
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY ఖమ్మం KHAMMAM
గురువారం 11 డిసెంబరు 2025



ప్రలోభ పర్వం



- తొలివిడత పంచాయతీ ఎన్నికల వేళ ఓటర్లకు తాయిలాలు
- ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.5వేలు
- గ్రామాల్లో పరిస్థితి మేరకు సాగిన డబ్బు పంపిణీ
- మద్యం, మాంసం, చీరలు కూడా..
- తొలివిడతలో భట్టి, తుమ్మల నియోజకవర్గాల్లోని పల్లెలు
- ఏడు మండలాల్లో 172 పంచాయతీల్లో నేడు ఎన్నికలు
- మధిర మండలం తొర్లపాడులో ప్రచారంలో వివాదం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గాల ఘర్షణ.. ఒకరికి గాయాలు

ఖమ్మం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రలోభపర్వానికి తెరలేచింది. గురువారం తొలివిడత పంచాయతీలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు, వారికి మద్దతిచ్చే పార్టీల నాయకులు, కార్యకర్తలు చివరి నిమిషం వరకు తాయిలాల పంపిణీలో నిమగ్నమయ్యారు. దీంతో ఓట్లరకు కాసులపంట పండుతోంది. గురువారం తొలివిడత ఎన్నికలు జరుగుతున్న పంచాయతీల్లో ఓటర్లకు డబ్బులే కాదు మద్యం, మాంసం, చీరలు తదితర వస్తువులను పోటాపోటీగా పంపిణీ చేశారు. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటు విలువ పెరిగింది. గతంలో అత్యధికంగా ఓటుకు రూ.రెండు వేలు పంపిణీ చేస్తే ఈసారి రూ.5వేల వరకు పంపిణీ చేశారు. తొలివిడతలో మొత్తం ఏడు మండలాల్లో ఎన్నికలు జరుగుతుండగా వాటిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర, ఖమ్మం నియోజకవర్గాలు ఉండటంతో అందరి చూపు వీటిపై ఉంది. ఈ నేపథ్యంలోనే పోరు ప్రతిష్టాత్మకంగా మారింది. కొన్ని చోట్ల డబ్బులే కాకుండా చీరలు, లుంగీలు, ప్రెషర్ కుక్కర్లు కూడా పంపిణీ చేశారు.

ఏడు మండలాల్లో నేడు పోలింగ్

ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజక వర్గంలోని నాలుగు మండలాలు ఎర్రుపాలెం, మధిర, చింతకాని, బోనకల్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఖమ్మం నియోజక వర్గంలోని రఘునాథ పాలెం, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొణిజర్ల, వైరా మండలాల్లో గురువారం ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం ఏడు మండలాల్లో 192పంచాయతీలకు గానూ 20 పంచాయతీలు ఏకగ్రీవం కావటంతో 172 పంచాయతీల్లో 480మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక 1,740 వార్డులకు గానూ 323 మంది ఏకగ్రీవం కావటంతో 1417 వార్డులకు 3,424 మంది బరిలో ఉన్నారు. బోనకల్‌లో 21 పంచాయతీలు, చింతకానిలో 24, కొణిజర్ల 27, మధిరలో 25, రఘునాథ పాలెం 32, వైరాలో 18 , ఎర్రపాలెం 25 పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు ఎన్నికలు జరుగుతున్నాయి.

ఓటుకు రూ.5వేల వరకు..

మధిర మండలం వెంకటాపురం పంచాయతీలో 262ఓట్లుమాత్రమే ఉండటంతో ఇక్కడ ఓటుకు రూ.5వేలు పంచారు. మిగిలిన చోట్ల రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేలు పంపిణీ చేశారు. చింతకాని మండలం బస్వాపురం పంచాయతీలో వెయ్యిమంది ఓటర్లుండగా ఇక్కడ ఓటుకు రూ.5వేలు చొప్పున పంచారు. వైరా మడలంలో ఓటుకు రూ.2వేల నుంచి రూ.3వేలు, రఘునాథ పాలెం మండలంలోని వి వెంకటాయపాలెంలో ఓటుకు రెండు వేలు మిగిలిన గ్రామాల్లో ఓటుకు రూ.1500 వరకు పంపిణీ చేశారు. ఎర్రుపాలెం మండలంలో కూడా ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.2వేలు, కొణిజర్ల మండలం తనికెళ్లలో ఓటుకు రూ.1500వరకు పంపిణీ చేశారు. పలు చోట్ల విచ్చల విడిగా మద్యం, మాంసం అందించారు. దీంతో పంచాయతీ పోరు అటు కాంగ్రెస్ ఇటు బీఆర్ఎస్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది. తొలివిడత పంచాయతీ ఫలితాలు పైనే అందరి ఉత్కంఠత నెలకొంది. పనిలో పనిగా కొన్ని చోట్ల గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల ఫలితాలపైన, వార్డుల పైనా పందాలు కాస్తున్నారు.

గ్రామ, కుల పెద్దలకు ప్రత్యేక ప్యాకేజీలు..

పది నుంచి 20ఓట్లు ఉన్న కుటుంబాలకు ఓటుకు రూ.5వేల డబ్బులతోపాటు ఆ కుటుంబ పెద్దకు ప్రత్యేక ప్యాకేజీగా అదనపు నగదు అందజేశారు. ఇక గ్రామ పెద్దలు, కుల పెద్దలు అయితే సామూహిక ఓట్లు వేయించేందుకు గాను ఓటుకు 5వేలు ఇవ్వడంతో పాటు సదరు పెద్దలకు అదనంగా రూ.50వేల నుంచి రూ.75వేల ప్యాకేజీ అందించారు. పలు పంచాయతీల్లో ఓటర్లకు చీర, లుంగీ, ప్రెషర్‌కుక్కర్ పంపిణీ చేశారు. కొన్ని చోట్ల పది మంది ఓటర్లను తీసుకువచ్చి ఓటు వేయించే వారికి అదనంగా రూ.50వేల ప్యాకేజీ అందించారు.

తొర్లపాడులో ఘర్షణ

మధిర మండలంలోని తొండల గోపవరం పంచాయతీలోని తొర్లపాడు గ్రామంలో బీఆర్ఎస్ , కాంగ్రెస్ వర్గాల మధ్య చెలరేగిన వివాదం ఘర్షణకు దారి తీసింది. బుధవారం ఆయా పార్టీల కార్యకర్తలు ఓటర్లను ఇంటింటికి వెళ్లి కలుసుకునే క్రమంలో వివాదం తలెత్తి.. అదికాస్తా ఘర్షణగా మారింది. ఈ ఘటనలో అద్దంకి రవికుమార్ అనే కాంగ్రెస్ నాయకుడి చెయ్యి విరిగింది. ఘర్షణ పడుతున్న వారిని పోలీసులు చెదరగొట్టారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త వాతావారణం ఏర్పడింది.



బోనకల్‌లో పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్సులతో వెళ్తున్న సిబ్బంది

తొలి పోరుకు వేళాయే!

- నేడు మొదటివిడత పంచాయతీ ఎన్నికలు
- జిల్లాలో ఏడు మండలాల్లోని 172 పంచాయతీలు... 1417 వార్డులకు పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 2,41,137 మంది
- పోలింగ్ సామగ్రితో కేంద్రాలకు తరలిన సిబ్బంది

ఖమ్మంకలెక్టరేట్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం చేశారు. గురువారం తొలివిడత పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తారు.దీని కోసం పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రానికి అన్ని పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు జిల్లాలో మొదటి విడత 7 మండలాలు కొణిజర్ల, రఘునాధపాలెం, వైరా, బోనకల్, చింతకాని, మధిర, (మిగతా 8వ పేజీలో)

ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్.
అనంతరం ఓట్ల లెక్కింపు.
ఫలితాల ప్రకటన



రఘునాథపాలెంలో సామగ్రి పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్

నిర్ణీత సమయంలో యూజీడీ పనులు పూర్తి చేయాలి

- అధికారులు, కాంట్రాక్టర్లకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు
- మధిరలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణంపై సమీక్ష



మునిసిపాలిటీ నూతన బిల్డింగ్ డిజైన్ పరిశీలిస్తున్న భట్టి

మధిర, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మధిర పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ (యూజీడీ) పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. బుధవారం మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో మధిరలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులపై ఆయన అధికారులు, కాంట్రాక్టర్‌తో సమీక్ష నిర్వహించారు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. మునిసిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనుల పురోగతిని తెలుసుకునేలా ఓ వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి దానిలో పోస్ట్ చేయాలని సూచించారు. ఇప్పటికే పనుల ఆలస్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మరింత ఆలస్యం కాకుండా పనులను థర్డ్ పార్టీతో నాణ్యత చెక్‌చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు, మధిర మునిసిపాలిటీకి చెందిన నూతన బిల్డింగ్ డిజైన్‌ను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్, డిఈ నరేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



చర్లలో చలి మంట కాగుతున్న యువకులు

భద్రాద్రి గజగజ

- గతంలో ఎన్నడూలేని విధంగా పెరిగిన చలితీవ్రత
- 9.5డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఏన్కూరు మండలం తిమ్మారావుపేటలో 11.9డిగ్రీలు
- సాధారణానికి పొంతన లేకుండా పడిపోతున్న వైనం
- బయటకు రావాలంటేనే భయపడుతున్న జనం

కొత్తగూడెం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చలితీవ్రత పెరిగింది. ముఖ్యంగా భద్రాద్రి జిల్లా వాసులు గజగజలాడుతున్నారు. కొద్దిరోజులుగా ఉష్ణోగ్రతలు కనిష్ఠస్థాయికి పడిపోతుండగా.. సాయంత్రం ఆరు గంటల నుంచే చల్లని గాలులతో కూడిన వాతావరణంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. పగటిపూట మాత్రం ఉష్ణోగ్రతలు 30డిగ్రీలకు తగ్గకుండా నమోదవుతుండగా రాత్రి వేళల్లో మాత్రం ఉష్ణోగ్రతలు 10డిగ్రీల లోపు నమోదవడం గమనార్హం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బుధవారం గుండాలలో 9.5డిగ్రీలు నమోదుకాగా గతేడాది ఇదే సమయానికి ఆ ప్రాంతంలో 19.3 డిగ్రీలు, ఖమ్మం జిల్లాలో ఏన్కూరు మండలం తిమ్మరావుపేటలో 11.9డిగ్రీలు నమోదుకాగా గతేడాది అక్కడ 19.4డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సగటున 17.1 డిగ్రీల సాధారణ ఉష్ణోగ్రత కాగా.. ఈ ఏడాది 12.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఖమ్మం జిల్లాలో 17.5 డిగ్రీలు సాధారణం కాగా.. 14.5 డిగ్రీలు నమోదైంది. కొత్తగూడెం జిల్లాలో నమోదైన ఉష్ణోగ్రతల్లో ఇంత తక్కువస్థాయిలో నమోదు కావడం ఇదే తొలిసారి. కాగా ఈ చలి తీవ్రత మున్ముందు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతుండగా.. రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రత మరో రెండు డిగ్రీలు తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

వారం రోజులుగా భద్రాద్రిలో నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఇలా..

తేదీ	కనిష్ఠం	గరిష్ఠం
డిసెంబరు10	9.5	32.7
డిసెంబరు9	11.1	32.8
డిసెంబరు8	12.3	32.5
డిసెంబరు7	13.1	32.8
డిసెంబరు6	13.3	32.3
డిసెంబరు5	16.2	32.8
డిసెంబరు4	19.5	32.4



(ఫైల్)

సైన్స్ ఫెయిర్‌తోనే
విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం

- ఈ నెల 20, 21 తేదీల్లో జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్
- వివరాలు ప్రకటించిన డీఈవో చైతన్య జైని 6

రెబల్స్‌కు కాంగ్రెస్ మద్దతు ఉండదు

- స్పష్టం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పంచాయతీ ఎన్నికలపై అభ్యర్థులకు దిశానిర్దేశం

కల్లూరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి రెబల్స్‌గా బరిలో ఉన్న అభ్యర్థులకు కాంగ్రెస్ శ్రేణుల మద్దతిచ్చే ప్రసక్తిలేదని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తన స్వగ్రామమైన కల్లూరు మండలంలోని నారాయణపురం వచ్చిన పొంగులేటిని.. పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులతో పాటు, పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన వారికి దిశానిర్దేశం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే రాగమయి, దయానంద్ సూచించిన అభ్యర్థులకే కాంగ్రెస్ మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేసినట్టు సమాచారం. కాంగ్రెస్ తరుపున రెబల్స్‌గా ఉన్న వారిని పార్టీ దూరంగా ఉంచుతుందన్నారు. ఈ క్రమంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని పలు మండలాల సర్పంచు అభ్యర్థుతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సర్పంచ్ గొల్లమందల వెంటేశ్వర్లు, బత్తులపల్లి సర్పంచ్ గుగులోతు ఉమారాణిని సత్తుపల్లి, అశ్వారరావుపేట ఎమ్మెల్యేలు రాగమయి, జారే ఆదినారాయణ, దయానంద్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డితో కలిసి సత్కరించారు. అంతకు ముందు తన తండ్రి రాఘవరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో సోదరుడు ప్రసాదరెడ్డితో కలిసి పాల్గొని.. తన తండ్రికి ఘన నివాళి అర్పించారు.



నారాయణపురం సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న మంత్రి పొంగులేటి

ఆయుర్వేదం.. సేవలు దూరం!

- వైద్యులు, మందుల్లేక, సిబ్బంది రాక అందని సనాతన వైద్యం
- మూడు నెలలకోమారు మందుల సరఫరాతో తీవ్ర ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

ఖమ్మం కలెక్టరేట్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సనాతన వైద్యాల్లో కీలకమైన ఆయుర్వేద వైద్యంతో ఎన్నో రకాల జబ్బులను మన పూర్వీకులు నయం చేశారు. దీనిపై నాలుగు తరాల క్రితం వరకు అపూర్వ ఆదరణ ఉండేది. ఇప్పటికీ 60ఏళ్ల పైబడిన వారు అయుర్వేదంపై విశ్వాసంతోనే ఉన్నారు. ఇలాంటి ప్రాశస్త్యం ఉన్న అయుర్వేద వైద్యం రోజురోజుకు దూరమవుతోంది. ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లేకపోవడంతో ఆ సేవలు ప్రజలకు అంతంత మాత్రంగానే అందుతున్నాయి. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న వైద్య సేవలకు సర్కారు ప్రాధాన్యం కల్పించకుంటే మరికొన్ని రోజులకు ఇది పూర్తిగా మరుగున పడుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఖమ్మం జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఆయుర్వేద ఆస్పత్రి ఉంది. దీంతో పాటు 21మండలాల్లోనూ 11 హోమియో ఆస్పత్రులు, మరో 8 ఆయుర్వేద ఆస్పత్రులున్నాయి. ఖమ్మం కేంద్రంలో అయుర్వేదం, యునానీ, హోమియోపతి ఆస్పత్రులున్నాయి. వీటికి కనీసం రోజుకు 150 నుంచి 200 మంది వరకు రోగులు వచ్చి వైద్యపరీక్షలు నిర్వహించుకుని మందులు వాడుతుంటారు. చర్మవ్యాధులు, సోరియాసిస్, గ్యాస్ట్రిక్, ఒళ్లు నొప్పులు , ఇతరత్రా జబ్బులకు ఇక్కడ ఖరీదైన మందులు అందిస్తున్నారు. దీంతో ఇక్కడి సేవలకోసం వివిధ ప్రాంతాల నుంచి రోగులు నిత్యం వస్తూఉంటారు.

ఎక్కడెక్కడంటే...!

జిల్లా కేంద్రంతో పాటు కూసుమంచి, తిరుమలాయపాలెం మండలం కాకరవాయి, ముదిగొండ, నేలకొండపల్లి, ఈర్లపూడి, మామునూరు తల్లాడ, పెనుబల్లి, మండలాల్లో హోమియోపతి ఆస్పత్రులున్నాయి. తల్లంపాడు, కొణిజర్ల, గొల్లపూడి, మధిర, సత్తుపల్లి, ఏన్కూరులో ఆయుర్వేద యూనానీ ఆస్పత్రులున్నాయి. వీటితో పాటు 18మండలాల్లో ఎన్ఆర్‌హెచ్ఎం (నేషనల్ రూరల్ హెల్త్ మిషన్) కింద మరికొన్ని డిస్పెన్సరీలను ఏర్పాటు చేసింది. వాస్తవానికి కూసుమంచి, కాకరవాయి, ముదిగొండ, ఈర్లపూడి, మధిర, సత్తుపల్లి మండలాల్లో ఆస్పత్రులకు ఇటీవలే రెగ్యులర్ వైద్యులను ప్రభుత్వం నియమించింది. మామునూరు ఆస్పత్రికి మాత్రం వైద్యుడు లేరు. దీంతో ఇక్కడ ఎన్నార్‌హెచ్ం కాంట్రాక్టు సిబ్బందికి అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్నారు.



ఖమ్మం జనరల్ ఆస్పత్రిలోని ఆయుర్వేద ఆస్పత్రి..

మందుల సరఫరా ఏదీ?

మన ఆయుర్వేద వైద్యంపై జనంలో కొంత నమ్మకం ఉన్నా ప్రభుత్వం ఈ ఆస్పత్రులకు మందులను సరఫరా చేయడంలో తీవ్ర జాప్యం చేస్తోంది. దీంతో ఇక్కడికి సరఫరా కావాల్సిన మందులు కూడా రావడం లేదు. ఫలితంగా రోగులు వస్తున్నా మందులు లేక.. (మిగతా 8వ పేజీలో)

సొంత గూటికి
మెప్మా

- కేఎంసీ నుంచి మయూరి సెంటర్‌కు మార్పు
- నేటినుంచి సొంత భవనం ద్వారా సేవలు

ఖమ్మం కార్పొరేషన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధికారులు సొంత గూటికి చేరుకున్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్లను పర్యవేక్షణ చేసి పట్టణాల్లోని దివ్యాంగులు, మహిళాలు ఆర్థిక సాధికారతకు కృషి చేస్తున్నారు. అయితే ఖమ్మం నగర పాలక సంస్థకు నూతన భవనం అందుబాటులోకి రావటంతో అప్పటి పరిస్థితులను అనుసరించి మెప్మా టీఎంసీతో పాటుగా డీఎంసీ కార్యాలయాన్ని కేఎంసీలోకి మార్చారు. తర్వాత విధుల్లోచేరిన ప్రాజెక్టు డైరెక్టర్లు కూడా కేఎంసీ కార్యాలయంలో విభాగాలు కేటాయించారు. ఇప్పుడు కేఎంసీలో డిప్యూటీ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారుల సంఖ్య పెరిగింది. కార్యాలయంలో ఛాంబర్ల కొరత ఏర్పడింది. దాంతో మెప్మా జిల్లా మిషన్ కో ఆర్డినేటర్‌తో పాటుగా ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయాలు మయూరి సెంటర్‌లోని సొంత భవనంలోకి బుధవారం మార్పులు చేశారు. గురువారం నుంచి మెప్మా జిల్లా కార్యాలయాలు అక్కడ నుంచే విధులు నిర్వహించనున్నారు.

'వైకుంఠ ఏకాదశి' ఏర్పాట్లు షురూ..


స్వాగత ద్వారాలను సిద్ధం చేస్తున్న కళాకారులు


ఆలయంలో దేవస్థానం అధికారులతో సాధువులు

స్వాగత ద్వారాలను సిద్ధం చేస్తున్న సిబ్బంది
భద్రాద్రి రామయ్యకు అభిషేకం, నిత్యకల్యాణం
స్వామివారిని దర్శించుకున్న గోదావరి నదీ పరిక్రమణ సాధువులు
రామాలయంలో విడతల వారీగా 400 మంది పూజలు

భద్రాచలం, డిసెంబర్ 10 (ఆంధ్రజ్యోతి) : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని పట్టణంలోని పలు చోట్ల భక్తులకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేయనున్న స్వాగత ద్వారాలను సిబ్బంది సిద్ధం చేస్తున్నారు. మిథిలా స్టేడియంలోని గ్యాలరీలో బుధవారం స్వాగత ద్వారాలను రాసే పనిలో కళాకారులు నిమగ్నమయ్యారు.

స్వామివారి నిత్యకల్యాణం

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి బుధవారంను పురస్కరించుకొని అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామివారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణ దారణ, యజ్ఞోపవీతదారణ, జీలకర్రబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేదాశీర్వచనం గావించారు. ఉప ప్రధాన అర్చకులు అమర వాది శ్రీనివాస రామానుజం పాల్గొన్నారు.

రామయ్యను దర్శించుకున్న గోదావరి నదీ పరిక్రమణ సాధువులు

గోదావరినదీ పరిక్రమణ (ప్రదక్షిణ)ను నిర్వహిస్తున్న 400మంది సాధువులు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని బుధవారం రాత్రి దర్శించారు. స్వామి రాజేంద్రదాస్ మహారాజ్ నేతృత్వంలో సాధువులు, పీఠాధిపతులు, యోగులు 400మంది గోదావరి నదీ పరిక్రమణను నిర్వహిస్తున్నారు. 6న నాసిక్‌లో ఇందుకు శ్రీకారంచుట్టగా సుమారు 120 వాహనాల్లో వీరు భద్రాచలం చేరుకొని రామయ్య దర్శనం చేసుకున్నారు. ఈసందర్భంగా దేవస్థానం అధికారులు వారికి స్వాగతం పలుకగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో కె.దామోదర్ రావు, ఏఈవో శ్రవణ్‌కుమార్, పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, స్థానాచార్యులు కేతఃస్థలశాయి, ప్రధాన అర్చకులు పొడిచేటి సీతారామానుజాచార్యులు, రామాయణపారాయణదారులు ఎస్టీజీ అంతర్వేది కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

జింకల వేటపై చర్యలకు ఉపక్రమించిన అధికారులు

ఫారెస్ట్ అధికారుల సూచన మేరకు గన్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేసిన పోలీస్‌శాఖ

పాల్వంచ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఖమ్మం జిల్లా సత్తుపల్లి అర్బన్ పార్కులో దుప్పులను వేటాడిన ఘటనపై అధికారులు చర్యలకు ఉపక్రమించారు. దుప్పులను వేటాడిన కేసులో అరెస్టయిన నిందితుడు మెచ్చా రఘు వద్ద నుంచి రెండు తుపాకులను భద్రాద్రి జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అడవి జంతువుల వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్‌సింగ్ నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే నిందితుడు మెచ్చా రఘు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా దమ్మపేట మండలానికి చెందిన వ్యక్తి కావడంతో వెంటనే భద్రాద్రి జిల్లా పోలీసులకు సమాచారం అందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు రంగంలోకి దిగిన భద్రాద్రి పోలీసులు విచారణ చేశారు. 2021లో మెచ్చా రఘుకు రెండు తుపాకులు వినియోగించుకోవడానికి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జారీ చేసిన లైసెన్స్‌తో అతను అడవి జంతుల వేటకు ఉపయోగించి దుర్వినియోగం చేసాడని, అతనికి జారీ చేసిన లైసెన్స్‌ను రద్దు చేయాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు సిఫారసు చేశారు. ఈ విషయాలను బుధవారం పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ ధ్రువీకరించారు.

ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో..

తాత్కాలిక నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రకటన విడుదల చేసిన ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయాధికారి రాజగోపాల్

ఖమ్మం లీగల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులో తాత్కాలిక పద్ధతిన పలు పోస్టుల్లో పని చేయుటకు అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయాధికారి రాజగోపాల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చిన్న పిల్లలపై జరిగే అఘాయిత్యాలు, పోక్సో కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులో పరిష్కరించేందుకు గాను మార్చి 2026 వరకు తాత్కాలిక పద్ధతిన స్పెషల్ ఫాస్ట్ ట్రాక్ కోర్టులో పని చేసేందుకు అర్హత గలిగిన సీనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, సీనియర్ అసిస్టెంట్‌కు నెలకు రూ.22,750, ఆఫీస్ సబార్డినేట్‌కు నెలకు రూ.15,600వేతనం ఉంటుందన్నారు. 65సంవత్సరాల లోపు వయసున్న రిటైర్డ్ జ్యుడీషియల్ ఉద్యోగులు, ఇతర అర్హులు కూడా ఈ నియామకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తెలంగాణ మినిస్టీరియల్ సర్వీసుల్లో పదవీ విరమణ పొందిన వారికి మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉందని పేర్కొన్నారు. రిటైర్మెంట్ పొందిన జ్యుడీషియల్ సిబ్బంది దరఖాస్తు చేసుకోని పక్షంలో జనరల్ అభ్యర్థులకు అవకాశం ఉంటుందని, వీరికి 18 నుంచి 34 లోపు వయసు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు సడలింపు ఉంటుందన్నారు. సీనియర్ అసిస్టెంట్ పోస్టుకు ఏదైనా విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలని, ఓఎస్‌పోస్టుకు 7 నుంచి 10వ తరగతి వరకు ఏదైనా ఒకటి ఉండాలని, 10కంటే ఎక్కువ చదివిన వారిని ఎంపిక చేయరని, డ్రైవింగ్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్, కుకింగ్ లాంటి నైపుణ్యం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. బయట వారి నుంచి 20 కంటే ఎక్కువ దరఖాస్తులొస్తే మెరిట్ ప్రకారం షార్ట్ లిస్ట్ చేసి రాత పరీక్ష లేదా ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 20వ తేదీ సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని స్పష్టం చేశారు.

జాతీయ సీనియర్ సిటిజన్ ఓపెన్‌మీట్‌లో ప్రతిభ

భద్రాచలం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంకు చెందిన రామ్మోహన్‌రావు హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ క్రీడామైదానంలో జరిగిన జాతీయ సీనియర్ సిటిజన్ ఓపెన్‌మీట్‌లో ప్రతిభ చాటారు. 3కె నడక పోటీలతో పాటు షాట్‌పుట్ ఈవెంట్లలో పాల్గొని రెండు కాంస్య పతకాలతో పాటు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. రామ్మోహన్‌రావును డివిజనల్ పెన్షనర్స్ సభ్యులు బందు వెంకటేశ్వరరావు, కె.సెల్వి ప్రసాద్, కోశాధికారి డి.కృష్ణమూర్తి, నాళం సత్యనారాయణ, సుబ్బయ్య చౌదరి, ఎస్.రాజబాబు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికుడి మృతి


అజయ్‌సింగ్ (ఫైల్)

కల్లూరు, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి) కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామ సమీపాన ప్రధాన రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ నుంచి అజయ్‌సింగ్ అనే భవన నిర్మాణ కార్మికుడు జీవనోపాధి కోసం నూతన భవనాల సీలింగ్ పనుల కోసం కల్లూరు పట్టణానికి వచ్చాడు. సదరు కార్మికుడు అజయ్‌సింగ్ సాయంత్రం 3గంటల సమయంలో పెద్దకోరుకొండిలో ఓ నూతన భవన సీలింగ్ పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై కల్లూరుకు వస్తుండగా మార్గమధ్యలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అజయ్‌సింగ్ తీవ్రంగా గాయపడ్డాడు. ఇదే సమయంలో ప్రధాన రహదారిపై కల్లూరు వైపునకు వెళుతున్న ఓ ఆటోను చూసిన అజయ్‌సింగ్ కేకలు వేసి ఆపగా సదరు ఆటోడ్రైవర్ క్షతగాత్రుడిని కల్లూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసువచ్చాడు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి అతను మృతి చెందాడు. ఈ సంఘటనపై కల్లూరు పోలీసులకు ఫిర్యాదు అందాల్సి ఉంది.

సాఫ్ట్‌బాల్ జాతీయ పోటీలకు చుంచుపల్లి క్రీడాకారుడు పృథ్వీరాజ్


క్రీడాకారుడు పృథ్వీరాజ్

చుంచుపల్లి, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): సాఫ్ట్‌బాల్ జాతీయ పోటీలకు చుంచుపల్లి మండల క్రీడాకారుడు పొన్నాల పృథ్వీరాజ్ ఎంపికైనాడు. మండల పరిధిలోని రుద్రంపూర్ గ్రామ పంచాయతీకి చెందిన పృథ్వీరాజ్ గతేడాది 2024లో భద్రాద్రి జిల్లా స్థాయిలో సీఎం కప్‌లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఇటీవలే హైదరాబాద్‌లో ముగిసిన 47వ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ చాంపియన్ షిప్ క్రీడలో పాల్గొని ప్రతిభ కనపరిచాడు. ఈ క్రమంలో ఈ నెల 14నుంచి 18వ తేదీ వరకు పశ్చిమ బెంగాళ్‌లో నిర్వహించే జాతీయ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. పృథ్వీరాజ్ ఎంపిక కావడం పట్ల సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ నవీన్, రుద్రంపూర్ హైస్కూల్ పీడీ కవిత, అథ్లెటిక్స్ అబ్జర్వర్ మహిధర్, పలువురు గ్రామస్తులు, వివిధ క్రీడా అసోసియేషన్ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు బుధవారం అభినందించి జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.

సైన్స్ ఫెయిర్‌తోనే విద్యార్థుల్లో శాస్త్రీయ ధృక్పథం

ఈ నెల 20, 21 తేదీల్లో ఖమ్మం జిల్లాస్థాయి సైన్స్‌ఫెయిర్
వివరాలు ప్రకటించిన డీఈవో చైతన్య జైని

ఖమ్మంఖానాపురంహవేలి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులలో సైన్సు పట్ల ఆసక్తిని రేకెత్తించడం, నూతన, వినూత్నమైన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థులు తాము చదువుతున్న శాస్త్రీయ భావనలను దైవందిన జీవితంలో అనువర్తింప చేయడానికి కోసం సైన్స్ ఫెయిర్ ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్లు ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లే ఈ ఏడాది ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్యజైని బుధవారం తెలిపారు. నగరంలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో ఈ సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైన్స్‌ఫెయిర్ వివరాలను ప్రకటించారు. విద్యార్థులలో ప్రకృతి పట్ల శాస్త్రీయ అన్వేషణ ధృక్పథాన్ని ప్రోత్సహించడం కోసం సైన్స్‌పట్ల ఆసక్తిని పెంపొందించడం, సైన్సు భావనలను వివిధ రూపాలలో అనువర్తింపజేయటం, లాజికల్ రీజనింగ్ ద్వారా ప్రతి అంశంలో శాస్త్రీయ పద్ధతిని అనువర్తింప చేయడం కోసం, విద్యార్థులు ప్రకృతిని అర్థం చేసుకోవడానికి స్వేచ్ఛగా ప్రశ్నలు అడగడం, పరికల్పనలను రూపొందించడం, వాటిని నిర్ధారణ చేసుకోవడానికి ప్రయోగాలను చేయడం తదితర అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవడం కోసం ఉపయోగపడుతుందని తెలిపారు. దైనందిన జీవితంలో ఎదురయ్యే వివిధ సమస్యల నుంచి డేటాను సేకరించడం, ఆ డేటాను విశ్లేషణ చేయడం, విమర్శనాత్మక, ఆలోచనాత్మక ధృక్పథాన్ని కలిగి ఉండి, సమస్య పరిష్కార నైపుణ్యాలను అలవర్చుకోవడం కోసం సైన్సును సమాజానికి అనుసంధానించడం, శాస్త్రీయ ధృక్పథం కోణంలో విద్యార్థులకు విస్తృత సామాజిక అవగాహన కోసం సైన్స్ ఫెయిర్లు ఉపయోగపడతాయన్నారు.

ఉప ఇతివృత్తాలు

స్థిరమైన వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు, గ్రీన్ ఎనర్జీ, ఉద్భవిస్తున్న సాంకేతికతలు, వినోద గణిత మోడలింగ్, ఆరోగ్యం పరిశుభ్రత, నీటి సంరక్షణ నిర్వహణ, అంశాలపై అవగాహన కల్పిస్తారు.

సెమినార్ అంశం

ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం అనే అంశంపై ఎగ్జిబిట్స్ ఉంటాయని తెలిపారు. వృత్తి రీత్యా ఉపాధ్యాయులు, డీ.ఎడ్, బీ.ఎడ్ ఉపాధ్యాయ శిక్షణార్థులు కూడా తమ వినూత్నమైన బోధనాభ్యసన సామగ్రి భావనలకు వాస్తవ రూపం కల్పిస్తూ తయారు చేసిన ఎగ్జిబిట్స్ కూడా ప్రదర్శించవచ్చు. ఇవిమాత్రమే కాకుండా ఖమ్మం జిల్లా ప్రత్యేకంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్ అనే అంశంపై కూడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉప ఇతివృత్తాలలో జిల్లాస్థాయి ప్రదర్శనల్లో మొదటి బహుమతి విజేతలు రాష్ట్రస్థాయి ప్రదర్శనలో పాల్గొంటారని తెలిపారు. జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక్ ప్రదర్శనలో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే బాలబాలికల పాల్గొనవచ్చని తెలిపారు. సైన్స్ ఫెయిర్‌లో వచ్చిన ప్రదర్శనలను మూల్యాంకనం చేయడానికి పటిష్టమైన ప్రమాణాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పిల్లల స్వంత సృజనాత్మకత పరికల్పనా సామర్థ్యం 20శాతం, ప్రదర్శనలో వాస్తవికత శాస్త్రీయ, గణిత ఆవిష్కరణల నమూనా 15శాతం, శాస్త్రీయ ఆలోచన, సూత్రం, విధానం 15శాతం, సాంకేతిక నైపుణ్యం, శ్రమ నైపుణ్యం, కళా నైపుణ్యం 15శాతం, సామాజిక ప్రయోజనం 15శాతం, ఆర్థిక (తక్కువ ధర), పోర్టబిలిటీ (రవాణా చేయడానికి అనువైనది), మన్నిక, మొదలైనవి 10శాతం, వివరణ ఎగ్జిబిట్ ప్రదర్శన 10శాతం, వెయిటేజ్ అందించవచ్చునని తెలిపారు.

ఆలయానికి రూ.10 లక్షల విరాళం అందజేత

అశ్వారావుపేట రూరల్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేటలోని మునిసిపాలిటీ కార్యాలయం సమీపంలో గల దాసాంజనేయస్వామి వారికి అమెరికాలో నివాసం ఉండే దంపతులు రూ.10లక్షల విరాళంగా అందించారు. ఆలయ ధర్మకర్త శీమకుర్తి రామలింగం కుమార్తె కేతేపల్లి మాణిక్యవాణి, రామ్‌కుమార్ దంపతులు అమెరికాలో నివాసం ఉంటున్నారు. ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఇండియాకు వచ్చిన ఈదంపతులు రూ.10లక్షల నగదును బుధవారం ఆలయానికి సంబంధించిన బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేసి వారి భక్తిని చాటుకున్నారు. విరాళం అందించిన రామ్‌కుమార్, వాణి దంపతులను పలువురు అభినందించారు.

వైభవంగా శ్రీ కృష్ణ భగవాన్ విగ్రహ శోభాయాత్ర

మణుగూరు డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మణుగూరు మునిసిపాలిటీ పరిధిలోని సుందరయ్యనగర్‌లో ఉన్న శ్రీ కృష్ణ మందిరంలో ప్రతిష్టబోయే శ్రీ కృష్ణ భగవానుడి విగ్రహనికి మణుగూరు పుర వీధుల్లో బుధవారం రాత్రి శోభా యాత్రను నిర్వహించారు. త్వరలో ఈ విగ్రహాన్ని సుందరయ్య నగర్‌లోని ఆలయంలో ప్రతిష్టించబోతున్నారు. తమిళనాడులోని మహాబలిపురం గ్రామంలో ఏక శిల్పంతో తయారు చేయబడిన ఈ విగ్రహాన్ని ఆలయ కమిటీ సభ్యులు మణుగూరుకు తెప్పించారు. బుధవారం విగ్రహం మణుగూరు చేరుకునే సరికి ఊరి పొలిమేరలో ఉన్న హనుమాన్ టెంపుల్ జంక్షన్ నుంచి మణికంఠనగర్, కనకదుర్గాదేవి, గాయత్రీ దేవి, చిన్న స్వామి, శివాలయం పీఠానికి చెందిన గురు స్వాములు, అయ్యప్పలు, శ్రీవారి సేవా భక్తుల కో ఆర్డీనేటర్ ఉమామహేశ్వర రాజు ఆధ్వర్యంలో అనేక మంది మహిళలు కోలాట నృత్యాల ద్వారా శోభాయాత్రను ఎంతో వైభవోపేతంగా తీసుకు వచ్చారు. కార్యక్రమాన్ని పర్యవేక్షణ బాధ్యలను తనుగుల గురుస్వామి, పతాంజలి ఇంద్రారెడ్డి, పూజారి చందులు నిర్వహించారు.



శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



సీఎంపీఎఫ్ సమస్యలపై అవగాహన పెంచుకోవాలి


మాట్లాడుతున్న చిరంజీవి

కొత్తగూడెం టౌన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సింగరేణి ఉద్యోగులు సీఎంపీఎఫ్ సమస్యలపై అవగాహనతో వ్యవహరించాలని కొత్తగూడెం రీజియన్ సీఎంపీఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ చిరంజీవి తెలిపారు. బుధవారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జీఎం కార్యాలయంలో కార్మికుల సీఎంపీఎఫ్‌కు సంబంధించి పర్సనల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సీఎంపీఎఫ్ సెటిల్‌మెంట్‌లను త్వరత్వరగా పూర్తి చేయాలన్నారు. సీ - కేర్ పోర్టల్ ద్వారా జీరో పెండెన్సీతో సీఎంపీఎఫ్ క్లియర్ క్లైమ్‌లను పూర్తి చేయాలని కోరారు. సెటిల్మెంట్ చేస్తున్న సిబ్బందిని అభినందించారు. ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయన్నారు. ఈ సమీక్షలో సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సీనియర్ పీఓ మురళి తదితరులు పాల్గొన్నారు.

50ఏళ్ల స్నేహబంధం..

జ్ఞాపకాలు పదిలం

» హైదరాబాద్‌లో కలుసుకున్న శ్రీరామచంద్ర కళాశాల పూర్వవిద్యార్థులు



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

లక్ష్మీదేవిపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఐదు దశాబ్దాల క్రితం అందరూ ఒకేచోట చదివారు. ఈ క్రమంలో ఆడుతూ పాడుతూ గడిపారు. కళాశాల విద్య పూర్తయిన అనంతరం ఎవరి ఉద్యోగాల్లో వారు, ఎవరి కుటుంబాలతో వాళ్లు విడివిడిగా స్థిరపడ్డారు. వారంతా 50ఏళ్ల తర్వాత కలిసి.. తమ స్నేహబంధాన్ని నెమరేసుకుని.. జ్ఞాపకాలను తమ గుండెల్లో పదిలపర్చుకున్నారు. ఈ సందర్భంగా వారికో కొత్త అనుభూతినిచ్చింది. అదే కొత్తగూడెం శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ 1974-77 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. ఆ సమయంలో ఇక్కడ విద్యనభ్యసించిన వారందరూ బుధవారం హైదరాబాద్‌లోని బొటానికా అపార్ట్మెంట్స్‌లోని క్లబ్‌హౌస్‌లో కలుసుకుని తమ అనుభవాలు పంచుకున్నారు. ఒకరికొకరు ఆత్మీయ పలకరింపులతో ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. కష్టసుఖాలను, జీవితంలో ఒడిదుడుకులను పంచుకున్నారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకను ఉప్పలపాటి రాజేంద్రప్రసాద్, ఉమాదేవి, సురేష్‌కుమార్ ముందుండి నడిపించారు.

పెదవాగుప్రాజెక్టు మరమ్మతులపై

నిర్లక్ష్యం తగదు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

అశ్వారావుపేట రూరల్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాల్లో వేలాది ఎకరాలకు సాగునీరందించే పెదవాగుప్రాజెక్టు మరమ్మతులపై ఎనలేని నిర్లక్ష్యం చూపుతున్నారని, గతేడాది వరదలకు గండిపడినా మరమ్మతులు చేయటంపై రెండు రాష్ట్రాలు పెడచెవిన పెట్టాయని ఇది పూర్తిగా రైతులను మోసగించటమేనని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని మామిళ్లవారిగూడెంలో బుధవారం తాండ్ర యుగంధర్ నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. పాలకుల నిర్లక్ష్యం వలన వేలాది మంది రైతులు సాగుకు దూరం అయ్యారని ఇది పాలకులు నిర్లక్ష్యమో రైతుల గ్రహపాటో అర్థంకావటంలేదన్నారు. గతేడాది గండి పడిన సమయంలో వచ్చిన మంత్రులు వచ్చి హామీలు ఇచ్చి తాత్కాలికంగా రింగ్‌బండ్‌ను ఏర్పాటు చేసి కోట్ల రూపాయల నిధులను ప్రాజెక్టులో పోశారు తప్ప ఏమీ ఉపయోగం కలగలేదన్నారు. పంటలు వేయక రైతులు పడుతున్న ఇబ్బందులు కళ్లెదుటే కనిపిస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవటం విచారకరమన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు తక్షణమే స్పందించి పెదవాగు ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి రైతుల ఇబ్బందులు తీర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ అంకత మల్లికార్జునరావు, మాజీ సర్పంచి పొట్టా రాజులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రాణదాతలుగా నిలవాలి

మణుగూరు రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలవాలని బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న పిలుపునిచ్చారు. బుధవారం మణుగూరులోని బీటీపీఎస్‌లో కింగ్డమ్ కల్చర్ మినిస్ట్రీ, హెల్పింగ్ హాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈ బిచ్చన్న ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంబించి మాట్లాడారు.. రక్తదానం చేయడం వల్ల బలహీనమవుతామని అనడం అపోహ మాత్రమేనని దీని వల్ల శరీరంలో కొత్తగా ఉత్పత్తి అయి మరింత శక్తి వస్తుందని పేర్కొన్నారు. బీటీపీఎస్ నిర్వాసిత గ్రామాలకు హెల్పింగ్ హాండ్స్ సంస్థ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్లాంట్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు మంమనార్ ఇస్రార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్లు మురళికృష్ణ, అనందప్రసాద్, బీమ్యానాయక్, వెంకటనాయుడు, శరత్, సుగుణకర్‌రావు, కార్మిక సంఘం నాయకులు ప్రసాద్, ఎండీ సాదిక్, ఆర్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

13న సత్తుపల్లికి చినజీయర్ స్వామి రాక

సత్తుపల్లిరూరల్, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి) : సత్తుపల్లి పట్టణానికి శ్రీ వైష్ణవ సంప్రదాయానికి చెందిన వేద పండితులు, ఆధ్యాత్మిక గురువు, ఉపదేశకులు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి ఈనెల 13న రానున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్యులు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ మాసాంతంలో ధనుర్మాసం ప్రారంభమవ్వనున్న నేపథ్యంలో స్థానిక జీవీ మాల్ వెనుక నూతనంగా నిర్మిస్తున్న సమగ్ర షాపింగ్ కాంప్లెక్స్‌లో ఆరోజు జరుగు శ్రీనివాసా కల్యాణంలో స్వామివారు పాల్గోనున్నట్లు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో ఆయన అనుచరులు, భక్తులు ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపించనున్నారని, సత్తుపల్లి పరిసర ప్రాంత భక్తులు తప్పనిసరిగా హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నిర్వహకులు బోనగిరి చెన్నారావు, ఇడపలపాటి సాంబశివరావు, శివప్రసాద్, రామకృష్ణ, తొంటెపు సురేష్, అడపా ముత్యాలరావు, మొరిశెట్టి సాంబశివరావు, బాడిశ రమేష్, ఎస్‌కే.బాబా తదితరులున్నారు.


సత్తుపల్లిలో మాట్లాడుతున్న రామకృష్ణమాచార్యులు

మహిళ ఆత్మహత్య


అనూష(ఫైల్)

సత్తుపల్లిరూరల్, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి) : ఉరివేసుకుని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన సత్తుపల్లి పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం ఎర్రగుంటకు చెందిన ఇమ్మనేని నరేంద్రతో సూర్యాపేట జిల్లా నకిరేకల్‌కు చెందన అనూష(37)తో 2012లో పెద్దలు వివాహం జరిపించారు. వీరు స్థానిక శ్రీవాణీ కళాశాల రోడ్డులలో అద్దెకు నివాసం ఉంటున్నారు. వీరి మధ్య అప్పుడప్పుడు మనస్పర్థలు వస్తున్న నేపథ్యంలో బుధవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో అనూష ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సాయంత్రం సమయంలో భర్త నరేంద్ర ఇంటికి వచ్చి ఎంత పిలిచినా ఆమె రాకపోవడంతో కిటికీలో నుంచి చూడగా ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని కనిపించింది. వెంటనే అతడు ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. కాగా మృతురాలికి 7వ తరగతి చదువుతున్న కుమార్తె ఉంది. బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రదీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వరమా... శాపమా?

- చెల్లని ఓట్లతో ఫలితాలు తారుమారు
- పంచాయతీ ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకమే
- అవగాహన రాహిత్యం.. మద్యం మత్తూ కారణమే
- అవగాహన సదస్సులు నిర్వహించని ఎన్నికల అధికారులు


పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేస్తున్న ఓటర్లు (ఫైల్)

అశ్వారావుపేట రూరల్, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకమే. ఎన్నికల వేళ ఒక్క ఓటు తేడాతో ఓడిపోయిన అభ్యర్థులు ఎంతో మంది ఉన్నారు. విజయం నాదే అని నమ్మకంతో ఉన్న అనేక మంది అభ్యర్థులు పది ఓట్లలోపు తేడాతో ఓడిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఒకటి లేదా రెండు ఓట్లతో ఓడిపోయిన అభ్యర్థులకు ఆ బాధ జీవితకాలం వెంటాడుతూనే ఉంటుంది. ఇందుకు ప్రధాన కారణం పోలింగ్ కేంద్రానికి ఓటరు మహాశయుల్లో కొందరు సక్రమంగా ఓటు వేయకపోవటమే. కొన్నిసార్లు ఓటర్ల అజాగ్రత్త, అవగాహన లేమి ఓ కారణమైతే, వృద్ధులకు కంటిచూపు మందగించడం వలన మరో కారణం. వీటిన్నింటినీ మించి కొందరు పోలింగ్ రోజున మద్యం మత్తులో కేంద్రానికి వచ్చి సక్రమంగా ఓటు వేయకపోవటం ద్వారా ఓట్లు చెల్లకుండా పోతున్నాయి. ఒక గుర్తు మీద కాకుండా రెండు మూడు గుర్తుల మీద స్వస్తిక్ ముద్ర వేయటం, గుర్తు మీద కాకుండా బయట ఓటు వేయటం, ఓటు వేసిన తరువాత బ్యాలెట్‌ను సక్రమంగా మడత పెట్టకుండా బాక్స్‌లో వేయటం వంటి వాటి ద్వారా ఓట్లు మురిగిపోతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో అభ్యర్థుల ఫలితాలు తారుమావుతున్నాయి. కొన్నిసార్లు విజేతకు, పరాజితుడికి మధ్య ఓట్ల అంతరం స్వల్పంగానే ఉంటుంది. అలాంటి సందర్భంలో చెల్లని ఓట్లు తీవ్ర ప్రభావం చూపుతాయి. గడిచిన పంచాయతీ ఎన్నికల్లో ప్రతి పంచాయతీలోనూ చెల్లని ఓట్లు పది నుంచి వంద వరకు ఉన్నాయి. అనేక పంచాయతీలో చెల్లని ఓట్లు కొందరికి వరంగా మరికొందరికి శాపంగా మారాయి. ప్రస్తుతం జిల్లాలో పంచాయతీ పోలింగ్ ప్రక్రియ నేటి నుంచి జరుగుతుంది. జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ పోలింగ్ జరగనుండగా నేటి ఉదయం ఏడు గంటల నుంచి మొదటి విడత పంచాయతీ పాలకవర్గాల పోలింగ్ ప్రక్రియ జరగనుంది.

> "అశ్వారావుపేట మండలం ఆసుపాక పంచాయతీలో 2014లో జరిగిన ఎన్నికల్లో కేవలం ఐదు ఓట్ల మెజారిటీతో సర్పంచిగా విజయం సాధించారు. ఇక్కడ మెజారిటీ కేవలం ఐదు ఓట్లు అయితే చెల్లని ఓట్లు 45వరకు ఉన్నాయి. దమ్మపేట మండలంలోని ఓ పంచాయతీలో అభ్యర్థి 15ఓట్లతో విజయం సాధించాడు. అక్కడా చెల్లని ఓట్లు యాభైకి పైగానే ఉన్నాయి. పై రెండు ఉదాహరణలను చూస్తే అభ్యర్థులు గెలిచిన ఓట్ల కంటే చెల్లని ఓట్లే అధికంగా ఉన్నాయి".

అవగాహన సదస్సులేవీ ?

ప్రజాస్వామ్య భారతావనిలో ఇప్పటి వరకూ పూర్తిస్థాయిలో పోలింగ్ జరిగిన ప్రతిచోటా చెల్లని ఓట్లు లేని ఎన్నికలే లేవు. ప్రతి పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో వేలల్లోనే చెల్లుబాటు ఓట్లు పోలవుతున్నాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నా ఎన్నికల సంఘం చేపడుతున్న చర్యలు శూన్యంగానే ఉంటున్నాయి. పార్టీలకు అతీతంగా బ్యాలెట్ విధానంలో జరిగే పంచాయతీ పోరుతో ఓటు వేసే విధానంపై పల్లెల్లో అధికారులు కలిగించే అవగాహన కార్యక్రమాలు శూన్యం. గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించటం, వీడియోల ద్వారా ఓటు వేసే విధానాన్ని వివరించటం ద్వారా నిరక్షరాస్యులు కూడా తేలిగ్గా ఓట్లు వేయగలుగుతారు. కానీ అధికార యంత్రాంగం ఇటువంటి చర్యలు ఎక్కడా చేపట్టడం లేదు. పూర్తిస్థాయి పోలింగ్, ప్రతి ఓటు చెల్లుబాటు అయ్యేలా ఎటువంటి చర్యలు తీసుకోకపోవటంతో పంచాయతీల్లో ప్రతిచోటా కనీసం పదికి తగ్గకుండా ఓట్లు మురిగిపోతున్నాయి. ఎన్నికల వేళ బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటు వేసే విధానాన్ని వివరించటమే తప్ప ఎన్నికల సంఘంగానీ, అధికార యంత్రాంగంగానీ ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించడం లేదు. ఓటర్లకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేథావులు అభిప్రాయపడుతున్నారు.

13 ఏళ్ల తరువాత ఎన్నికలు..


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ తదితరులు

భద్రాచలం మేజర్ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

సిబ్బందికి ఎన్నికల సామగ్రి అందజేత

పరిశీలించిన కలెక్టర్, పీవో, సబ్‌కలెక్టర్, ఏఎస్పీలు

మొత్తం వార్డులు 20, ఓటర్లు 40,761

భద్రాచలం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం మేజరు గ్రామ పంచాయతీకి గురువా రం ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసిం ది. భద్రాచలం పంచాయతీకి 13 ఏళ్ల విరామం తరువాత ఎన్నికలు జరుగుతుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. 2012లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన భూక్య శ్వేత సర్పంచ్‌గా విజయం సాధించారు. ఈసారి భద్రాచలం మండలంలో ఒక పంచాయతీ ఉండగా 20 వార్డులు ఉన్నాయి. సర్పంచ్ బరిలో ఐదుగురు అభ్యర్థులున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పూనెం కృష్ణ, బీజేపీ, టీడీపీ, జనసేన బలపరిచిన అభ్యర్థి బి.హరిశ్చంద్రనాయక్, బీఆర్ఎస్, సీపీఎం, జీడీపీ బలపరిచిన మానె రామకృష్ణల మధ్య ప్రధానంగా పోటీ నెలకొని ఉంది. కాగా 20 వార్డులకు గాను 75 మంది అభ్యర్థులు బరిలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇదిలా ఉండగా గురువారం ఎన్నికలు జరగనుండటంతో మండలపరిషత్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందికి అధికారులు ఎన్నికల సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ జితేష్‌వి పాటిల్, భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్‌లు పర్యవేక్షించగా తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు, భద్రాచలం సీఐ నాగరాజు, ఎస్సై రామకృష్ణ, ఎంపీడీవో నారాయణ, పంచాయతీ కార్యదర్శి సీహెచ్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

భద్రాద్రి పంచాయతీ వివరాలు

పంచాయతీ	భద్రాచలం
వార్డులు	20
మొత్తం ఓటర్లు	40,761
పురుషులు	19,624
స్త్రీలు	21,136
ఇతరులు	01
పోలింగ్ కేంద్రాలు	60

ఒక వార్డుకు మూడు పోలింగ్ కేంద్రాలు

ఒక్కో పోలింగ్ కేంద్రంలో 650 నుంచి 670 వరకు ఓట్లు

మొత్తం మూడు రూట్లు

ముగ్గురు సెక్టోరియల్ అధికారులు

ఎన్నికలు ముగిసిన పది రోజుల్లోపు ఖర్చుల వివరాలను సమర్పించాలి

భద్రాద్రి జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి శ్రీనివాస్

జూలూరుపాడు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ ఎన్నికలు ముగిసిన పది రోజుల్లోగా ఖర్చులకు సంబంధించిన వివరాలను సమర్పించాలని జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి ఏ.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండలంలోని వెంగన్నపాలెం గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గెలిచిన, ఓడిపోయిన అభ్యర్థులందరూ ఎన్నికల్లో ఖర్చు చేసిన వ్యయాల ఖాతా నిర్వహణ రిజిస్టరును అందజేసి రసీదును పొందాలన్నారు. ఏకగ్రీవం ద్వారా గెలుపొందిన అభ్యర్థులు వివరాలను సమర్పించాలన్నారు. ఖర్చుల వివరాలను తెలియజేయకపోతే వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేసేందుకు అనర్హులవుతారని తెలిపారు. బరిలో నిలిచిన అభ్యర్థులు నగదు రూపంలో ఖర్చు చేయవద్దన్నారు. సర్పంచ్ అభ్యర్థులు అయితే రూ1.50లక్షలు, వార్డు సభ్యులు రూ.30వేల వరకు ఖర్చు పెట్టుకోవచ్చన్నారు. సమావేశంలో అసిస్టెంట్ ఎన్నికల మండల అధికారి నాగరాజు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో అజయ్, సీఐ శ్రీలక్ష్మీ, ఎస్ఐ రవి, ఎంపీఓ తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న భద్రాద్రి జిల్లా ఎన్నికల వ్యయ నోడల్ అధికారి శ్రీనివాస్

సర్పంచ్ బరిలో గర్భిణి..

కొండరెడ్ల గ్రామంలో పోటాపోటీగా ప్రచారం

అశ్వారావుపేట రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో నిండు గర్భిణి సర్పంచ్ బరిలో నిలిచి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మండలంలోని కొండరెడ్ల పంచాయతీ అయిన పాతరెడ్డిగూడెం పంచాయతీ గిరిజన మహిళకు రిజర్వ్ కావటంతో కాంగ్రెస్ పార్టీ తరపున కొండరెడ్ల సామాజిక వర్గానికి చెందిన ఉమ్మల వెంకటరమణ సర్పంచ్‌గా నిలిచి ప్రచారం చేస్తున్న అభ్యర్థి ఏడు నెలల గర్భవతి. గ్రామ పంచాయతీలో పరిధిలోని నాలుగు గ్రామాల్లో 644మంది ఓటర్లు ఉన్నారు. గర్భిణి అయినా ఆమె ఓటర్లను కలుస్తూ తనకు ఓటు వేయాలని వేడుకుంటోంది.


కొండరెడ్ల మహిళ వెంకట రమణ

పోలింగ్ సరళి పరిశీలనకు

కలెక్టరేట్‌లో ఏడు స్క్రీన్ల ఏర్పాటు


కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్లను పరిశీలిస్తున్న ఖమ్మం కలెక్టర్ అనుదీప్

360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

వెబ్‌క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్‌ను పరిశీలించిన ఖమ్మం కలెక్టర్ అనుదీప్

ఖమ్మం కలెక్టరేట్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : గ్రామపంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్‌క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు 7 మండలాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిలో మొత్తం 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 1006 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు, వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేశామని ప్రశాంత ఎన్నికలకు చర్యలు తీసుకున్నట్లుచెప్పారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పర్యవేక్షించేందుకు మండలానికి ఒకటి చొప్పున కలెక్టరేట్‌లో మానిటరింగ్ సెల్‌లో 7 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడత పోలింగ్ ప్రక్రియను కలెక్టర్‌తో పాటు సాధారణ పరిశీలకులు ఇతర ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలించి ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేస్తున్నాయా లేదా చివరిసారి క్రాస్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ ఆయా కేంద్రాల అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డీఆర్వో ఏ.పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు, ఈడీఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు హనుమాచారి తదితరులున్నారు.

తీవ్రంగా గాయపడిన కాంగ్రెస్ నేత రవికుమార్

తొర్లపాడులో ఇరు పార్టీల మధ్య ఘర్షణ


గ్రామంలో పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసిఇన దృశ్యం

పల్లె సమరం

మధిర రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంజిల్లా మధిర మండలం తొండలగోపవరం గ్రామపంచాయతీ పరిధిలోని తొర్లపాడు గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం రెండు రాజకీయ పార్టీల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో అధికార కాంగ్రెస్‌కు చెందిన మండల ఎస్సీసెల్ నేత, మధిర ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మధిర మండలం తొండలగోపవరం గ్రామపంచాయతీ పరిధిలో తొర్లపాడు గ్రామం కూడా కలదు. ఈ గ్రామంలోని పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్, సీపీఎం కలిసి పోటీ చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీచేస్తుంది. మంగళవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియడంతో బుధవారం ఇరు పార్టీల నాయకులు ఓటర్లను వ్యక్తిగతంగా కలిసేందుకు మధ్యాహ్నం 2 గంటల సమయంలో తొర్లపాడు గ్రామంలో పలు వీధుల్లో తిరుగుతున్నారు. ఈ సమయంలో సీపీఎం నేత మద్దాల ప్రభాకర్ ఇంటి వద్ద రోడ్డుపై రెండు వర్గాల వారు ఎదురుపడ్డారు. ఈ క్రమంలో మాటా మాటా పెరిగి తిట్టుదండకంతో వాగ్వాదానికి దిగారు. చివరకు ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణలో బీఆర్ఎస్, సీపీఎం కార్యకర్తలు కాంగ్రెస్ నేత అద్దంకి రవికుమార్‌పై దాడికి పాల్పడటంతో ఎడమచేయికి తీవ్రగాయాలయ్యాయి. సీపీఎంకు చెందిన మద్దాల ప్రభాకర్ చేయికి స్వల్పగాయాలయ్యాయి. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలింగ్ మరికొన్ని గంటలకు ముందు రాజకీయ ఘర్షణ చోటుచేసుకోవడంతో వాతావరణం వేడెక్కింది. తీవ్రంగా గాయపడిన కాంగ్రెస్ నేత రవిని మధిరలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. మధిర టౌన్ సీఐ రమేష్, రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవి హుటాహుటిన తొర్లపాడు గ్రామానికి చేరుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు మధిర రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకున్నారు. గ్రామంలో ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చింది.

ఓటెయ్యాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరి

18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా చూపించొచ్చు

ఖమ్మంకలెక్టరేట్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ ఎన్నికల్లో ఓటరుగా ఓటేయ్యాలంటే పోలింగ్ కేంద్రంలో ఓటరు గుర్తింపు కార్డు లేకుంటే ఇతర 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి వెంట తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఓటర్లు తమ గుర్తింపు కోసం ఎపిక్‌కార్డు (ఓటరు ఐడీ) రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతించిన ఈ క్రింది 18 ప్రత్యామ్నాయ పత్రాలలో ఏదో ఒక దానిని చూపించవచ్చని స్పష్టం చేశారు. ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ పాన్‌కార్డు, బ్యాంక్, పోస్టుఆఫీస్ పాస్‌బుక్ (ఫొటోతో), రేషన్‌కార్డు (ఫొటోతో), పట్టాదారు పాస్‌బుక్, ఉపాధిహామీ జాబ్‌కార్డు, దివ్యాంగుల ధృవీకరణ పత్రం (ఫొటోతో), పెన్షన్ పత్రాలు వీటిలో ఏదైనా ఒకటి చూపించి ఓటు వేయవచ్చని సూచించారు.

115 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

రైతులు ఇక్కడే అమ్ముకోవాలి : డీసీవో శ్రీనివాస్

జూలూరుపాడు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలని డీసీవో ఏ.శ్రీనివాస్ అన్నారు. బుధవారం జూలూరుపాడులోని సొసైటీ కార్యలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. మండలంలోని ధాన్యం కొనుగోళ్ల వివరాలను సీఈవో నరసింహారావును అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో 115 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రాలలో గోనె సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

కావడిగుండ్లలో రాజకీయ 'రంగస్థలం'

పంచాయతీ పాలనలో మార్పుకోరుతూ..

కాంగ్రెస్ అభ్యర్థి పోస్టర్ల ముద్రణ

పోటీ ఉంటేనే అభివృద్ధి అంటూ వినతి

అశ్వారావుపేట రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కావడిగుండ్లలో రాజకీయ రంగస్థలం.. మారబోతోందా మార్పు మంచిదే.. ఏ రంగంలోనైనా పోటీ ఉంటేనే అభివృద్ధి సాధ్యం... రాజకీయాల్లో ఉత్సాహవంతులైన యువతను ఆదరించండి.. కొత్తతరం కొత్త ఆలోచనలను స్వాగతించండి అంటూ ఓ అభ్యర్థి ఓటర్లను ఆకట్టునేలా పోస్టర్లను ముద్రించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని అత్యంత మారుమూలన ఉండే గిరిజన పంచాయతీ కావడిగుండ్ల. ఈ పంచాయతీ 2004లో ఏర్పడగా నాటి నుంచి నేటి వరకు ఇక్కడ ప్రజాపంథా మాస్‌లైన్ అభ్యర్థులే సర్పంచిగా పనిచేశారు. అంటే పంచాయతీ పూర్తిగా మాస్‌లైన్ పాలనలోనే ఉంది. తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీచేసిన యువకుడు కావడిగుండ్లలో రాజకీయ రంగస్థలం పేరిట పోస్టర్లను ముద్రించి పంచాయతీలోని అన్ని గ్రామాల్లో అంటించారు. పాలనలో మార్పు రావాలని, మరింతగా అభివృద్ధి జరగాలంటే తనను గెలిపించాలంటూ రంగస్థలం పేరిట ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. రంగస్థలం పోస్టర్ ఇపుడు చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల రణరంగంలో రంగస్థలం మార్పు కోరుతుందో లేదో వేచి చూడాల్సిందే.



కావడిగుండ్లలో అంటించిన పోస్టర్లు

మా ఆయనకు ఓటేయొద్దు!

ఇల్లిల్లు తిరిగి చెబుతున్న ఓ మహిళ

దుమ్ముగూడెం మండలంలో చర్చనీయాంశం

దుమ్ముగూడెం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తన భర్తకు ఓటెయొద్దని అతని భార్యే స్వయంగా ఇల్లిల్లు తిరిగి చెప్పడం ఓటర్లను ఆశ్చర్యపరుస్తోంది. దుమ్ముగూడెం మండలంలోని ఓ గ్రామపంచాయతీలో బుధవారం ఆమె చేసిన ప్రచారం చర్చకు దారితీసింది.సదరు మహిళ భర్త ఓ పార్టీ మద్దతుదారుడిగా ఓ వార్డు సభ్యుడిగా బరిలో దిగారు. అయితే ఆమె తన బంధువు గ్రామ సర్పంచ్‌గా మరో పార్టీ తరపున పోటీ చేశాడు. తొలివిడతలో ఎన్నిక జరిగే ఈ గ్రామంలో ఇరువర్గాల మధ్య హోరాహోరీగా సాగుతుండగా.. తమ వార్డులో తన భర్త వల్ల ఓట్లు చీలకూడదనే ఉద్దేశంతో ఆమె తన భర్తకు ఓటెయొద్దని ఇంటింటికి వెళ్లి ఓటర్లకు వివరిస్తోంది. ఇదిలా ఉంటే ఆమె భర్త కూడా మంగళవారం వరకు అవకాశం ఉన్నా తన కోసం కూడా ప్రచారం చేసుకోకుండా మౌనంగా ఉండటంతో అతడు పోటీ చేసిన పార్టీకి తలనొప్పిగా మారింది. చివరకు సదరు పార్టీ నాయకులే అతడి తరపున ప్రచారం చేసుకోవాల్సి వచ్చింది. ఒక వేళ గెలిచినా అతడు పార్టీతరపున ఉంటాడా? తమ బంధువువైపు వెళ్తాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పాల్వంచ ప్రభుత్వాస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

ప్రాణాలు నిలిపిన వైద్యులు

పాల్వంచ టౌన్, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి) : అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని వైద్యులు కాపాడిన సంఘటన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం చోటు చేసుకుంది. వైద్యులు కథనం ప్రకారం పశ్చిమ బెంగాల్‌కు చెందిన బిశాల్ తమాంగ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లోని గణేష్‌టెంపుల్ ఏరియాలో నివసిస్తున్నాడు. అతను నూడిల్స్ పాయింట్‌లో మాస్టర్‌గా పని చేస్తున్నాడు. ఉదయం చాకుతో తన గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గొంతు భాగం పూర్తిగా తెగిపోవడంతో పరిస్థితి విషమించింది. కుటుంబ సభ్యులు హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించగా అత్యవసర చికిత్స కోసం వరంగల్‌కు రిఫర్ చేసారు. కానీ బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న ఆసుపత్రి సమన్వయ అధికారి రవిబాబు తక్షణమే పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆదేశించి కావలసిన ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన చేసారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి శస్త్ర చికిత్సల విభాగం వైద్యులు, సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించి అరుదైన శస్త్ర చికిత్స చేసి నిండు ప్రాణాన్ని నిలబెట్టారు. అనంతరం తమాంగ్‌ను భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి లోని ఐసీయుకు తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉంది. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేష్‌వీ పాటిల్ కష్టతరమైన శస్త్ర చికిత్స చేసి వ్యక్తిప్రాణాలు కాపాడిన వైద్య బృందాన్ని అభినందించారు.


శస్త్రచికిత్స అనంతరం తమాంగ్‌తో వైద్య బృందం

ఎన్నికల్లో ఈవీఎంలకు స్వస్తి పలకాలి

బ్యాలెట్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి

తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని

నేలకొండపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఈవీఎంలతో ఎన్నికలు నిర్వహించటం వల్ల ట్యాంపరింగ్ జరుగుతున్నదని.. అందువల్ల ఈవీఎంలతో నిర్వహించే ఎన్నికల విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కొత్తకొత్తూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ఓటర్లు ఈవీఎంల ద్వారాకంటే బ్యాలెట్ ద్వారానే ఓటింగ్ జరపాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌ను వినియోగించాలనే వారిసంఖ్య దాదాపుగా 75 శాతంగా ఉందన్నారు. అభివృద్ధి చెందిన ప్రాశ్చాత్య దేశాలు సైతం బ్యాలెట్ ద్వారానే ఎన్నికలను నిర్వహించుకుంటున్నాయనే విషయాన్ని గుర్తించాలన్నారు. కానీ భారతదేశ పాలకులు మాత్రం ఓటర్ల అభిప్రాయాలను, హక్కులను పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ అయినప్పటికీ రాజకీయ పాలకుల చేతిలో కీలుబొమ్మగా మారుతున్నదని ఆరోపించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ జన సమితి ప్రచారం ముమ్మరం చేస్తుందన్నారు. సమావేశంలో జిల్లా నాయకుడు మాదాసు శ్రీనివాసరావు, ఖమ్మం నగర నాయకుడు గడ్డం వెంకటరెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు



అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

ఖమ్మంఅర్బన్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు చోట్ల చేపట్టిన అభివృద్ధి పనులను కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య బుధవారం పరిశీలించారు. ఇల్లెందు క్రాస్ రోడ్, బల్లేపల్లి ప్రాంతాల్లో జరుగుతున్న డ్రెయినేజీ నిర్మాణాలు, ఫుట్‌పాత్‌ల పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణాలు జరుగుతున్న చోట ఎక్కడా నీరు ఆగకుండా దిగువకు వెళ్లేలా చూడాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎత్తుపల్లాలు లేకుండా సమతలంగా నిర్మాణాలు చేయాలని సూచించారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

తుంబూరు దయాకరరెడ్డి



జల్లేపల్లిలో ప్రచారం చేస్తున్న దయాకరరెడ్డి

తిరుమలాయపాలెం, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పంచాయతీ ఈఎన్నికల ప్రచారంలో భాగంగా జల్లేపల్లి, చంద్రుతండా తదితర కాంగ్రెస్ అభ్యర్థుల మద్దతుగా పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నెపర్తి,పోట్ల కిరణ్ పాల్గొన్నారు.

దాడికి యత్నించిన వారిని శిక్షించాలి

మధిర రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొండలగోపవరం గ్రామపంచాయతీ పరిధిలోని తొర్లపాడు గ్రామంలో సీపీఎం నాయకుల ఇంటిపై దాడికి యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లానాయకుడు కల్యాణం వెంకటేశ్వరరావు కోరారు.బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు.



పోలింగ్ సామగ్రి తీసుకునేందుకు వచ్చిన సిబ్బంది, మాట్లాడుతున్న ఏడీసీపీ ప్రసాదరావు

తొలివిడతకు సర్వం సిద్ధం

- 2గంటల తర్వాత ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అనుదీప్, అదనపు కలెక్టర్ శ్రీజ

రఘునాథపాలెం, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలో ఉన్న మొత్తం 37పంచాయితీలకు గానూ 5పంచాయితీలు ఏకగ్రీవమయ్యాయి, మిగిలిన 32పంచాయితీలకు గురువారం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. 32పంచాయితీలలో జరిగే ఎన్నికకు గానూ 108 మంది సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉన్నారు. ఎన్నికల నిర్వహణకు గానూ మండలంలో మొత్తం 717మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. బుధవారం ఎన్నికల సిబ్బందితో మండల కేంద్రం రఘునాథపాలెంలోని రైతువేదిక ప్రాంతం జాతర వాతావరణాన్ని తలపించింది. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం వరకు సిబ్బందికి ఎన్నికలకు సంభందించిన డ్యూటీలను వారికి కేటాయించిన గ్రామాల ఎన్నికలకేంద్రాల అనుమతి పత్రాలను అందించారు. కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, అదనపు కలెక్టర్ శ్రీజ మండల ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల విషయమై మండల ఎంపీడీవో ఆశోకుమార్,ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి ద్వారా తెలుసుకున్నారు. కాగా ఎన్నికల నిర్వహణకు గానూ మొత్తం నాలుగు జోన్లు, 11రూట్లుగా విభజించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, సీసీకెమేరాలతో పర్యవేక్షించనున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్‌జరుగుతుందని,ఆతర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉపసర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో జీ నర్సింహారావు, తహసీల్దార్ శ్వేత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు
అదనపు డీసీపీ లాండ్ అర్డర్

రఘునాథపాలెం: మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అదనపు డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు రఘునాథపాలెం మండలం గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ బందోబస్తు, రూట్ మొబైల్ బందోబస్త్, పోలింగ్‌స్టేషన్‌బందోబస్త్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. శాంతిభద్రతల దృశ్య ఎన్నికల ఫలితాలు వెల్లడించిన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతీఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపర చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలోఅడిషనల్ డీసీపీ(ఏఆర్) కుమారస్వామి, టౌన్‌ఏసీపీ రమణమూర్తి, సిఐ ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.

ఓటు తిప్పలు



రాకాసితండా గ్రామం

తిరుమలాయపాలెం, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): మండలంలోని అజ్మీరతండా పంచాయతీ శివారు రాకాసితండా వాసులకు ఓటు తిప్పలు తప్పడంలేదు. ఏళ్లతరబడి నుంచి ఇబ్బంది పడుతున్నారు. స్థానిక సంస్థలు,అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వేరేప్రాంతాలకు వెళ్లిఓటు హక్కు వినియోగించడానికి నానాఅవస్థలు పడుతున్నారు. సుమారురెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న అజ్మీరాతండా ఆకేరుదాటి కాలినడకన రావాల్సి వస్తుంది.గ్రామంలో సుమారు 184 మంది ఓటర్లు ఉన్నారు. ఈఓట్లు అజ్మీరతండా పంచాయతీలో ఉన్నాయి.

కాంగ్రెస్ నేత మృతి

తిరుమలాయపాలెం,డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన మాజీఉపసర్పంచ్, యువజన కాంగ్రెస్ నేత తోట నాగరాజు (40) మంగళవారం మృతిచెదాడు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. నాగరాజు తిరుమలాయపాలెం ఉపసర్పంచ్‌గా కూడా పనిచేశారు.ఆయనభౌతికకాయాన్ని స్థానిక మాజీసర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, కొమ్ము శ్రీను, గోళ్ల లింగయ్య, కొప్పుల వెంకటరావు నివాళులర్పించారు.

ఇక స్వచ్ఛతకు లైన్‌క్లియర్

- రూ.25లక్షలతో ఎఫ్ఎస్‌సీపీ సెంటర్ మరమ్మతులు
- 15రోజుల్లో అందుబాటులోకి: కమిషనర్, కేఎంసీ



మరమ్మతులు చేస్తున్న నిపుణులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఖమ్మంకార్పొరేషన్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): నగరంలోని సెప్టిక్ ట్యాంకుల ద్వారా బయటకు తరలించే వ్యర్థాలకు ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకోనున్నారు. గతేడాది మున్నేరు వరద పోటుకు మానవ వ్యర్థాల శుద్ధి కేంద్రం(ఎఫ్ఎస్‌సీపీ) కేంద్రం భారీగా ధ్వంసమైంది.కాగా వీటిమరమ్మతులకు మోక్షం దక్కింది. నవంబరు 19న ప్రపంచ మరుగుదొడ్ల అవగాహన దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య స్పందించారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో ధ్వంసమైన ఎఫ్ఎస్‌సీపీ సెంటర్ మరమ్మతుల విషయంపై సమీక్షించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలోను కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిపాలనపరమైన అనుమతులు తీసుకున్నారు. దీంతో రెండురోజులుగా మున్నేరు పరివాహక ప్రాంతంలోని మానవ వ్యర్థాల శుద్ధి కేంద్రం మరమ్మతులు వేగంగా జరుగుతున్నాయి. మున్నేరు వరదలకు కొట్టుకుపోయిన విద్యుత్, ఎలక్ట్రికల్,మిషనరీలు, మోటార్లు, ఫిల్టర్లను తిరిగి నిర్మాణం చేస్తున్నారు. రూ.20 లక్షల నుంచి రూ.25లక్షల అంచనాలు వేసి పనులు ప్రారంభించారు.

నగరంలో 76 వేల మరుగుదొడ్లు జియో ట్యాగింగ్

ఖమ్మం నగరంలో 80వేలకు పైగా నివాసాలు ఉండగా వాటిలో 76వేల మరుగుదొడ్లను ఇప్పటికే జియోట్యాగింగ్ చేశారు. నిబంధనల మేరకు ప్రతీ మూడేళ్ల కోసారి నిండినా నిండకపోయినా మరుగుదొడ్లు శుభ్రం చేయటం ద్వారా అవి పూడి పోకుండా ఉంటాయి. నగరంలోని 76వేల మరుగుదొడ్లను శుభ్రం చేయించేందుకు మూడేళ్ల వరకు కార్యచరణ చేశారు. ప్రాంతాల వారీగా విభజన చేసి మూడేళ్ల కాలంలో ప్రతీ మరుగుదొడ్డిని శుభ్రం చేసే అవగాహన కల్పిస్తున్నారు.

కేఎంసీ ద్వారా రూ.2వేలు మాత్రమే

మరుగుదొడ్డిని శుభ్రం చేయించేందుకు బయట మార్కెట్‌లో రూ.4వేల వరకు సెప్టిక్ వాహన దారులు తీసుకుంటున్నారు. ట్యాంకర్‌లో ఎక్కువగా నీరు ఉంచి కొన్ని మరుగుదొడ్లను రెండు ట్యాంకులకు నింపి డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. అయితే ఖమ్మం నగరపాలక సంస్థ నుంచి మరుగుదొడ్లు శుభ్రం చేయించేందుకు అవకాశం కల్పించారు. కేఎంసీ ఫిర్యాదుల నెంబర్ 79012 98265 కాల్ చేస్తే మరుగుదొడ్డి శుభ్రం చేసేందుకు కేవలం రూ.2వేలకు వాహనాలను ఏర్పాటు చేస్తారు.

15రోజుల్లో అందుబాటులోకి...
అభిషేక్ ఆగస్త్య, కమిషనర్, కేఎంసీ

మున్నేరు పరివాహక ప్రాంతంలోనే మానవ వ్యర్థాల శుద్ధి కేంద్రం ఉండటంతో గతేడాది వచ్చిన మున్నేరు వరదలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. దానిని మధ్యలో ఒకసారి మరమ్మలులు చేయించాం. అయినా మళ్లీ మరమ్మతులకు గురైంది. దీంతో పూర్తిస్థాయిలో విద్యుత్, ఎలక్ట్రికల్, మోటార్లు, ఫిల్టర్లు కొత్త వాటిని నిర్మాణం చేస్తున్నాం. రెండు రోజుల నుంచి పనులు ప్రారంభమైనాయి. పక్షం రోజుల్లో ఎఫ్ఎస్‌సీపీ సెంటర్ అందుబాటులోకి వస్తుంది. మానవ వ్యర్థాల నుంచి వచ్చిన ఎరువులను వ్యవసాయ సేంద్రీయ ఎరువులుగా డివైడర్లలో మొక్కలకు వినియోగిస్తాం.

వీధివ్యాపారులకు న్యాయం చేయాలి

మార్కెట్‌ను సందర్శించిన బీజేపీ నాయకులు

ఖమ్మంకార్పొరేషన్,డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని వీధివ్యాపారుల మార్కెట్‌లో కూరగాయల అమ్మకాలు చేస్తున్న వ్యాపారులకు సరైన న్యాయం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్రకోశాధికారి దేవసాని వాసుదేవరావు కోరారు. బుధవారం వీధివ్యాపారుల మార్కెట్‌ను వారు సందర్శించారు. వ్యాపారులతో నేరుగా మాట్లాడారు. వ్యాపారుల వద్ద నుంచి సేకరించిన డిపాజిట్లుకు రశీదులు ఇవ్వాలని, ఎన్నో ఏళ్లగా వ్యాపారం చేస్తున్న వారిని అదే దుకాణాల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు.

కలకోట సొసైటీ చైర్మన్‌గా రాధాకృష్ణ



బోనకల్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని కలకోట సొసైటీ చైర్మన్‌గా మారెపల్లి రాధాకృష్ణకు బాధ్యతలు అప్పగిస్తూ బుధవారం జిల్లా సహకార అధికారి ఉత్తర్వులను జారీ చేశారు. ఇప్పటి వరకు సొసైటీ చైర్మన్‌గా పని చేసిన కర్నాటి రామకోటేశ్వరరావు పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేస్తున్నందున ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో నూతన చైర్మన్ ఎన్నికను పాలక వర్గ సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు. నూతన చైర్మన్‌కు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

రెబల్స్‌కు మద్దతిస్తే క్రమశిక్షణ చర్యలు

సత్తుపల్లి, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి) : సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీచేసిన రెబల్స్, వారికి మద్దతు ఇచ్చిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆపార్టీ మండల కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి నిలబెట్టిన అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీచేసిన రెబల్స్ అభ్యర్థుల జాబితాను పార్టీ విడుదల చేయగా వారిలో పొదిలి మారేశ్వరరావు (కాకర్లపల్లి), దొడ్డా రాజేంద్రప్రసాద్ అలియాస్ అమ్ములు (బేతుపల్లి), కూసంపూడి వీరబాబు (తుంబూరు), కాల్నేని రాజేష్ (సదాశివునిపాలెం), మెచ్చు రామకృష్ణ, పొట్టా బాబూరావు (చెరుకుపల్లి), వేంపాటి సతీష్ (సిద్ధారం)లు ఉన్నారని వివరించారు. వీరు గ్రామాల్లో నిర్వహించే ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థులమని చెప్పుకోరాదని సూచించారు.

కాంగ్రెస్ నేతల్లో ఐక్యతారాగం

కొమ్మినేపల్లి సర్పంచ్ అభ్యర్థిగా అనురాధను గెలిపించాలని తీర్మానం
మల్లిబాబు, ధనియాకుల వర్గాలు కలిసి ప్రచారం



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అనురాధ

కామేపల్లి,డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): కొమ్మినేపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా దారావత్ అనురాధను గెలిపించాలని నిర్ణయించారు. తొలుత కాంగ్రెస్ అభ్యర్థిగా దారావత్ అనురాధ నామినేషన్ వేయగా, అనంతరం రెబల్‌గా బానోత్ నర్సింహనాయక్, దారావత్ లాలు నామినేషన్ వేశారు. ఇది కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారింది. ఇల్లెందు ఎమ్మెల్యే కనకయ్య ఆదేశాలతో మేకల మల్లిబాబు యాదవ్‌వర్గం, ధనియాకుల హన్మంతరావు వర్గాలు ఒక్కటై రెబల్‌గా వేసిన అభ్యర్థులను బుజ్జగించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దారావత్ అనురాధను 14న జరిగే ఎన్నికల్లో గెలిపించాలని తీర్మానించారు.రెండు వర్గాలు ఒక్కడవడంతో జిల్లావ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ సమావేశంలో శబరినాథ్, మద్దిన్ని రమేష్,నర్సింహనాయక్, పత్యే అహ్మద్, కొమ్మిన్ని శ్రీనివాసరావు,మాధవరావు, మల్లిఖార్జున్‌రావు, తోటకేరి భద్రయ్య, రబ్బానిపాష, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం గ్రామంలో ముమ్మరంగా ప్రచారం చేశారు.

టీడీపీ అభ్యర్థులను గెలిపించాలి : మల్లెంపాటి

ఖమ్మంమామిళ్లగూడెం, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు కోరారు. బుధవారం ఆయన టీడీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయంలో అన్నిగ్రామాలకు అత్యంత ప్రాధాన్యతను కల్పించి అభివృద్ధి చేసిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. టీడీపీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాల్లో అభివృద్ధికి ఆస్కారం ఉంటుందన్నారు.

శాంతిభద్రతలపై దృష్టి సారించాలి

వైరా, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): వైరా మండలంలో మొదటివిడతలో గురువారం జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఏడీసీపీ ప్రసాదరావు స్పష్టం చేశారు. కొణిజర్ల, వైరా మండలాల గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్, రూట్ మొబైల్ పోలింగ్ స్టేషన్ బందోబస్తు సిబ్బంది విధివిధానాలపై బుధవారం అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు సహకరించాలని కోరారు. ఏఆర్అడిషనల్ డీసీపీ కుమారస్వామి,వైరాసీఐ వై.వెంకటప్రసాద్, ఎస్‌ఐ పుష్పాల రామారావు తదితరులున్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న అధికారులు

కారేపల్లి,డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఓటర్లకు పంచేందుకు మద్యం, డబ్బులు తరలించకుండా మండల పరిధిలోని లలితాపురం వద్ద అధికారులు తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారి శుభదేవి ఆధ్వర్యంలో ఇల్లెందు-ఖమ్మం ప్రధాన రహదారిలో ప్రయాణించే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. తనిఖీ చేసే వాహనాలకు సంబంధించిన వీడియో తీస్తున్నారు. ఈసందర్భంగా శుభదేవి మాట్లాడుతూ అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని, వారి వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు.

బాలోత్సవ్ ప్రారంభం

ఖమ్మంఅర్బన్, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి):ఖమ్మంబాలోత్సవ్ బుధవారం ఖమ్మంలోని మంచికంటిహాల్‌లో ఘనంగా ప్రారంభమైంది. బోడేపూడి విజ్ఞానకేంద్రం, టీపీఎస్‌కే, జేవీవీ, ఆల్‌పెన్షనర్స్, ఎస్ఎఫ్ఐ పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బాలోత్సవ్‌లో నగరంలోని పాఠశాలల చిన్నారులు పాల్గొన్నారు. తొలుత జెండాను, బీవీకే మేనేజర్ బాలోత్సవ కన్వీనర్ వై.శ్రీనివాసరావు, తుమ్మల వెంకట్రావు ఆవిష్కరించారు. బాలోత్సవ్ నిర్వాహకురాలు కానూరి హిమబిందు రిబ్బన్ కటింగ్ చేశారు. మొదటిరోజున చిన్నారులకు చిత్రలేఖనం, వక్తృత్వం,నృత్య పోటీలు నిర్వహించారు.





ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

ఘనంగా ఐక్య క్రిస్మస్ సంబురాలు



కేక్ కట్ చేస్తున్న ఎనోష్‌కుమార్

కల్లూరు, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): లోకానికి నిజమైన వెలుగు క్రీస్తు ప్రభువేనని అంతర్జాతీయ దైవ సందేశకులు డాక్టర్ జాన్‌వేస్లీ అన్నారు. కల్లూరులో మంగళవారంరాత్రి ఏఐసీసీ ఆధ్వర్యంలో ఘనంగా ఐక్య క్రిస్మస్ సంబరాల్లో పాల్గొని ప్రసగించారు. ఈ సందర్భంగా టీఎస్ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు ప్రసంగిస్తూప్రతి ఒక్కరు ప్రేమతత్వముతో జీవించాలన్నారు. అనంతరం ఏఐసీసీ రాష్ట్రఅధ్యక్షుడు ఏనోష్ కుమార్ ప్రసంగిస్తూ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు క్రీస్తు ప్రేమను, దయను, శాంతి సమాధానమును విడిచి పెట్టవద్దని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షుడు నిర్మల్‌కుమార్, కార్యదర్శి బాలరాజు, ఏఐసీసీ మండల అధ్యక్షుడు ఎబినేజర్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు డేవిడ్‌రాజు, జల్లీ జైపాల్, జాన్‌పరంజ్యోతి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదం.. సేవలు దూరం!

(5వ పేజీ తరువాయి)

వైద్యులు లేక అవస్థలు పడుతున్నారు. మందులు కూడా ప్రతీ మూడు నెలలకోమారు సరఫరా చేస్తున్నారు. మందులు వచ్చినప్పుడు మాత్రమే రోగులు వస్తున్నారు తప్ప మిగిత సమయంలో వైద్యులు ఖాళీగా కూర్చోవాల్సి వస్తోంది. సరఫరా అయ్యే మందులు అరకొరగా వస్తుండడంతో మళ్లీ మూడు నెలల వరకు నిరీక్షించాల్సి వస్తోందని రోగులు.. ఇటు వైద్య సిబ్బంది వాపోతున్నారు.

యోగా కేంద్రాల నిర్వహణ కూడా అస్తవ్యస్తమే..

ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా జిల్లాలో ఆయుష్ ఆస్పత్రులను హెల్త్ వెల్‌నెస్ సెంటర్లుగా తీర్చి దిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జిల్లాలోని 16 కేంద్రాలకు యోగా కేంద్రాలను మంజూరు చేసింది. ఒక్కో కేంద్రానికి రూ.6లక్షల చొప్పున నిధులను కేటాయించారు. వీటితో షెడ్లను హడావిడిగా నిర్మించారు. నిర్మించిన రెండేళ్ల తర్వాత యోగా శిక్షకులను ఏర్పాటు చేసింది. ఖమ్మం జిల్లా ఆస్పత్రికి మహిళ, ఇద్దరు పురుష యోగా శిక్షకులను నియమించింది. వారికి పారితోషికం ఇస్తున్నా ఆశించిన ఫలితం లభించడం లేదు. అధికారులు మాత్రం లెక్కల్లో నిర్వహిస్తున్నట్లు చెబుతున్నా... అడపాదడపానే నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. జిల్లా ఆస్పత్రి వైద్యుడు గత మూడు రోజులుగా సెలవులో వెళ్లారు. మరో రెండు రోజుల వరకు రారని అక్కడి సిబ్బంది చెబుతున్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు, కార్యాలయం వరంగల్‌లో ఉండడం కారణంగా ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తొలి పోరుకు వేళాయే!

(5వ పేజీ తరువాయి)

ఎర్రుపాలెం మండలాల్లో పోలింగ్ ప్రక్రియను నిర్వహించనున్నారు. వీటి పరిధిలో 20 పంచాయతీలు ఏకగ్రీవాలు అవగా.. మిగిలిన 172 గ్రామ పంచాయతీల్లో 488 మంది సర్పంచ్, 1,740 వార్డులకు గానూ 323 ఏకగ్రీవం కావటంతో 1417 వార్డులకు 3,424 మంది బరిలో ఉన్నారు. తొలి విడత ఎన్నికల్లో మొత్తం 2,41,137మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 1,16,384మంది పురుషులు, 1,24,743 మంది మహిళలు, ఇతరులు 10మంది ఓటర్లున్నారు. మొత్తం 1,582 పోలింగ్‌కేంద్రాల్లో పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ ఏర్పాట్లు సిద్ధం చేశారు. 1,899 మంది పోలింగ్ ఆఫీసర్లు, 2321 మంది పోలింగ్ సిబ్బందిని వినియోగిస్తున్నారు. 360 పోలింగ్‌కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నారు. 21 మంది మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియను పరిశీలించనున్నారు. తొలివిడతలో పోలింగ్ కోసం 2089 బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉంచారు. ఈ ఎన్నికల్లో 36 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లోకేషన్స్ గుర్తించారు. 162 సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించారు. మండల కేంద్రాల్లో ఏర్పాట్లు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి ఎన్నికల అధికారులు, సిబ్బంది సామగ్రితో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.



వీధి వ్యాపారులకు సరైన న్యాయం చేయాలి

ఖమ్మం కార్పొరేషన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని వీధి వ్యాపారుల మార్కెట్‌లో కూరగాయల అమ్మకాలు చేస్తున్న వ్యాపారులకు సరైన న్యాయం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి దేవసాని వాసుదేవరావు కోరారు. బుధవారం వీధి వ్యాపారుల మార్కెట్‌ను వారు సందర్శించారు. వ్యాపారులతో నేరుగా మాట్లాడారు. వ్యాపారుల వద్ద నుంచి సేకరించిన డిపాజిట్లకు రశీదులు ఇవ్వాలని, ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేస్తున్న వారిని అదే దుకాణాల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కలకోట సొసైటీ చైర్మన్‌గా రాధాకృష్ణ



బోనకల్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని కలకోట సొసైటీ చైర్మన్‌గా మారేపల్లి రాధాకృష్ణకు బాధ్యతలు అప్పగిస్తూ బుధవారం జిల్లా సహకార అధికారి ఉత్తర్వులను జారీ చేశారు. ఇప్పటి వరకు సొసైటీ చైర్మన్‌గా పని చేసిన కర్నాటి రామకోటేశ్వరరావు పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేస్తున్నందున ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలో నూతన చైర్మన్ ఎన్నికను పాలక వర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. నూతన చైర్మన్‌కు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

దాడికి యత్నించిన వారిని శిక్షించాలి

▸▸ సీపీఎం జిల్లా నాయకుడు వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

మధిర రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొండలగోపవరం గ్రామపంచాయతీ పరిధిలోని తొర్లపాడు గ్రామంలో సీపీఎం నాయకుల ఇంటిపై దాడికి యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా నాయకుడు కల్యాణం వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి సర్పంచ్ అభ్యర్థి గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయనే కారణంతోనే అధికార పార్టీ నాయకులు సీపీఎం నాయకులపై దాడికి యత్నించారని ఆరోపించారు. సమావేశంలో మండల, పట్టణ కార్యదర్శులు మందా సైదులు, పడకంటి మురళీ, తేలప్రోలు రాధాకృష్ణ, బీఆర్ఎస్ నాయకుడు రామిరెడ్డి పాల్గొన్నారు.

రెబల్స్‌కు మద్దతిస్తే క్రమశిక్షణ చర్యలు

సత్తుపల్లి, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి) : సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీచేసిన రెబల్స్, వారికి మద్దతు ఇచ్చిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆపార్టీ మండల కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి నిలబెట్టిన అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీచేసిన రెబల్స్ అభ్యర్థుల జాబితాను పార్టీ విడుదల చేయగా వారిలో పొదిలి మారేశ్వరరావు (కాకర్లపల్లి), దొడ్డా రాజేంద్రప్రసాద్ అలియాస్ అమ్ములు (బేతుపల్లి), కూసంపూడి వీరబాబు (తుంబూరు), కాల్నేని రాజేష్ (సదాశివునిపాలెం), మెచ్చు రామకృష్ణ, పొట్టా బాబూరావు (చెరుకుపల్లి), వేంపాటి సతీష్ (సిద్దారం)లు ఉన్నారని వివరించారు. వీరు గ్రామాల్లో నిర్వహించే ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థులమని చెప్పుకోరాదని సూచించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మాజీ ఏఎంసీ చైర్మన్ లక్ష్మణ్‌రావు

పెనుబల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వీఎంబంజర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు భూక్యా రాజబాబు సర్పంచ్ అభ్యర్థిత్వం కోసం ప్రయత్నించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ వేరే అభ్యర్థికి సర్పంచ్ టిక్కెట్ కేటాయించడంతో వీఎంబంజర్ గ్రామాభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృషిచేసినందుకి ఆకర్షితుడినై బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కల్లూరు మాజీ ఏఎంసీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణ్‌రావు భూక్యా రాజబాబుకు కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. భూక్యా రాజబాబుతోపాటు 20కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు తేజావత్ భద్రు, హరి, ఇస్లావత్ కృష్ణ, ఇస్లావత్ సునీత మేకతొట్టి కృష్ణవేణి, భూక్యా రాణిలు బీఆర్ఎస్‌లో పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

ఘనంగా ఐక్య క్రిస్మస్ సంబురాలు



కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర ఏబీసీ అధ్యక్షుడు ఎనోష్‌కుమార్

కల్లూరు, డిసెంబరు10 (ఆంధ్రజ్యోతి): లోకానికి నిజమైన వెలుగు క్రీస్తు ప్రభువేనని అంతర్జాతీయ దైవ సందేశకులు డాక్టర్ జాన్‌వేస్లీ అన్నారు. కల్లూరులో మంగళవారం రాత్రి ఏబీసీ ఆధ్వర్యంలో ఘనంగా ఐక్య క్రిస్మస్ సంబరాల్లో పాల్గొని ప్రసగించారు. ఈ సందర్భంగా టీఎస్ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు ప్రేమ తత్వముతో జీవించాలన్నారు. అనంతరం ఏబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఏనోష్‌కుమార్ ప్రసంగిస్తూ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు క్రీస్తు ప్రేమను, దయను, శాంతి సమాధానమును విడిచి పెట్టవద్దని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షుడు నిర్మల్‌కుమార్, కార్యదర్శి బాలరాజు, ఏబీసీ మండల అధ్యక్షుడు ఎబినేజర్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు డేవిడ్‌రాజు, జల్లీ జైపాల్, జాన్‌పరంజ్యోతి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

కారేపల్లి, డిసెంబరు10(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఓటర్లకు పంచేందుకు మద్యం, డబ్బులు తరలించకుండా మండల పరిధిలోని లలితాపురం వద్ద అధికారులు తనిఖీ కేంద్రం ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారి శుభదేవి ఆధ్వర్యంలో ఇల్లెందు-ఖమ్మం ప్రధాన రహదారిలో ప్రయాణించే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. తనిఖీ చేసే వాహనాలకు సంబందించిన వీడియో తీస్తున్నారు. ఈసందర్భంగా శుభదేవి మాట్లాడుతూ అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని, వారి వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న అధికారులు

ఎన్నికలకు సర్వం సిద్ధం



వైరాలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం

వైరా, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వైరా మండలంలో గురువారం జరుగనున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నిలకు సర్వం సిద్ధం చేశారు. 18గ్రామపంచాయతీల్లో 24,430మంది ఓటర్లు సర్పంచ్‌లు, వార్డుసభ్యుల భవితవ్వాన్ని తేల్చనున్నారు. 18పంచాయతీ ఎన్నికలకు 168పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఈ ఎన్నికల సిబ్బందికి వార్డుల వారీగా వైరాలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఎన్నికల సామగ్రిని బుధవారం అందజేశారు. పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ సందర్శించి పరిశీలించారు. ఎంపీడీవో సక్రియ, ఇన్‌చార్జ్ తహసీల్దార్ సీహెచ్.సురేష్‌బాబుకు పోలింగ్ సామగ్రి పంపిణీపై పలు సూచనలు చేశారు. 350మంది ఎన్నికల సిబ్బంది, నలుగురు జోన్ ఆఫీసర్లు, ఎనిమిదిమంది రూట్ ఆఫీసర్లు, 22మంది ఆర్వోలు పోలింగ్ విధులు నిర్వహిస్తున్నారు. అదనపు ఎస్పీ, ఇద్దరు సీఐలు, ఏడుగురు ఎస్ఐలు, 110మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

చింతకాని: చింతకాని మండల కేంద్రంలో బుధవారం ఆయా గ్రామాలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రిని అధికారులు పంపిణీ చేశారు. మొత్తం 26 గ్రామాల్లో 2 ఏకగ్రీవం కాగా 24 గ్రామ సర్పంచ్‌లు, 206 వార్డులకు 650 ఎన్నికల సిబ్బందిని నియమించారు. బందోబస్తు కోసం ఇద్దరు ఏసీపీలు, ఇద్దరు సీఐలు, 13 మంది ఎస్ఐలతో పాటు 399 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలించి సిబ్బందికి పలు సూచలను చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్, మండల అధికారులు పాల్గొన్నారు.

బోనకల్: ఎన్నికల నిబంధనల మేరకు సిబ్బంది విధులు నిర్వర్తించాలని అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజ ఆదేశించారు. బోనకల్ రైతువేదికలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రమాదేవి, తహసీల్దార్ రమాదేవి, మండల ప్రత్యేకాధికారి విజయభాస్కరరెడ్డి, ఎంఈవో దామాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మధిర రూరల్: మధిర మండలంలో 27గ్రామ పంచాయతీలకుగానూ రెండు పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 25గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. బుధవారం స్థానిక టీవీఎం ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో శాస్త్రీలు దగ్గరుండి పర్యవేక్షించారు. వైరా ఇన్‌చార్జ్ ఏసీపీ వసుంధర యాదవ్ స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది పలు సూచనలు చేశారు.

కాగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఓటుకు రూ.5వేలు పంపిణీ చేసినట్లు సమాచారం. అలాగే మండలంలోని మరో 14గ్రామపంచాయతీల్లో ఓటుకు రూ.2వేల చొప్పున పంపిణీ చేసినట్లు ప్రచారం జరుగుతుంది.

ఎర్రుపాలెం: మండలంలో ఎన్నికలకు ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ పోలింగ్‌బూత్‌లకు ఎన్నికల అధికారులు బుధవారమే చేరనున్నారు. మండల ప్రత్యేకాధికారి విజయచంద్ర, ఎంపీడీవో సురేంద్రలు ఎన్నికల సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అందించారు. ఎన్నికల ఏర్పాట్లను అడిషనల్ కలెక్టర్ శ్రీజ పర్యవేక్షించి సూచనలు చేశారు. మండలంలో 283వార్డులు, 25 గ్రామపంచాయతీల్లో జరుగుతున్న ఎన్నికలకు 587 మంది పీవో, ఓపీవోలు, 34మంది ఆర్‌వోలు, 100మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో వైరా యూనిట్ ఎంవీఐ రాజశేఖర్, తహసీల్దార్ మన్నే ఉషాశారద, ఆర్ఐలు రవికుమార్, జగదీష్ ఎంపీవో శ్రీలక్ష్మి, జీపీవోలు,గ్రామకార్యదరుప్యలు, ఎన్నికల సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.



వైరాలో ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న సిబ్బంది



చింతకానిలో పంపిణీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ శ్రీజ

గ్రామాల్లో శాంతిభద్రతలపై దృష్టి సారించాలి

వైరా, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వైరా మండలంలో మొదటివిడతలో గురువారం జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఏడీసీపీ ప్రసాదరావు స్పష్టం చేశారు. పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు కొణిజర్ల, వైరా మండలాల గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్, రూట్ మొబైల్, పోలిం గ్ స్టేషన్ బందోబస్తు సిబ్బంది విధివిధానాలపై బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు అందరు సహకరించాలని కోరారు. ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, వైరా సీఐ వై.వెంకట ప్రసాద్, ఎస్ఐ పుష్పాల రామారావు తదితరులున్నారు.



వైరాలో ప్రసంగిస్తున్న ఏడీసీపీ ప్రసాదరావు

బోనకల్/ చింతకాని: ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పోలీసు సి బ్బంది అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం సూచించారు. బుధవారం ఆయా మండలాల్లో పోలీసు సిబ్బందికి బందోబస్తు విధి విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీపీ సాంబరాజు, సీఐ రాజు, ఎస్ఐ వీరేందర్ పాల్గొన్నారు.

ఎర్రుపాలెం : గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు అందరు సహకరించాలని వైరా ఇన్‌చార్జి ఏసీపీ వసుంధరా యాదవ్ ప్రజలను కోరారు. ఎర్రుపాలెం మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన అయ్యవారిగూడెం, భీమవరం గ్రామాలను బుధవారం ఆమె పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ రమేష్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం



ఎర్రుపాలెంలో మాట్లాడుతున్న వైరా ఏసీపీ వసుంధరయాదవ్

ఆయుర్వేదం.. సేవలు దూరం!

(5వ పేజీ తరువాయి)

వైద్యులు లేక అవస్థలు పడుతున్నారు. మందులు కూడా ప్రతీ మూడు నెలలకోమారు సరఫరా చేస్తున్నారు. మందులు వచ్చినప్పుడు మాత్రమే రోగులు వస్తున్నారు తప్ప మిగిత సమయంలో సిబ్బంది వైద్యులు ఖాళీగా కూర్చోవాల్సి వస్తోంది. సరఫరా అయ్యే మందులు అరకొరగా వస్తుండడంతో మళ్లీ మూడు నెలల వరకు నిరీక్షించాల్సి వస్తోందని రోగులు.. ఇటు వైద్య సిబ్బంది వాపోతున్నారు.

యోగా కేంద్రాల నిర్వహణ కూడా అస్తవ్యస్తమే..

ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా జిల్లాలో ఆయుష్ ఆస్పత్రులను హెల్త్ వెల్‌నెస్ సెంటర్లుగా తీర్చి దిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జిల్లాలోని 16 కేంద్రాలకు యోగా కేంద్రాలను మంజూరు చేసింది. ఒక్కో కేంద్రానికి రూ.6లక్షల చొప్పున నిధులను కేటాయించారు. వీటితో షెడ్లను హడావిడిగా నిర్మించారు. నిర్మించిన రెండేళ్ల తర్వాత యోగా శిక్షకులను ఏర్పాటు చేసింది. ఖమ్మం జిల్లా ఆస్పత్రికి ఒక మహిళ, ఇద్దరు పురుష యోగా శిక్షకులను నియమించింది. వారికి పారితోషికం ఇస్తున్నా ఆశించిన ఫలితం లభించడం లేదు. ఇక్కడ యోగా కేంద్రాన్ని నిర్వహిస్తున్నదీ లేనిదీ స్పష్టత లేదు. అధికారులు మాత్రం లెక్కల్లో నిర్వహిస్తున్నట్లు చెబుతున్నా.. అడపాదడపానే నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. జిల్లా ఆస్పత్రి వైద్యుడు గత మూడు రోజులుగా సెలవులో వెళ్లారు. మరో రెండు రోజుల వరకు రారని అక్కడి సిబ్బంది చెబుతున్నారు. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు, కార్యాలయం వరంగల్‌లో ఉండడం కారణంగా ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తుంబూరు అభివృద్ధికి కృషి చేస్తా

▸▸ ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి చీకటి చిట్టీరావు

సత్తుపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి):తనను గెలిపిస్తే తుంబూరు గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆ గ్రామ సర్పంచి అభ్యర్థిగా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న చీకటి చిట్టీరావు ఓటర్లకు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన గ్రామంలో ఇంటింటి వెళ్లి ఓటర్లను కలుసుకొని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంబూరులో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని వాటి పరిష్కారమే తన ప్రాధాన్యత అన్నారు. మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరుస్తానని, విద్య, సాగునీటి వసతులు మెరుగుపరిచేందుకు తన వంతు కృషి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు సక్రమంగా అందిస్తామని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి, మంత్రుల సహకారంతో శాశ్వత అభివృద్ధి పనులు చేసేందుకు నిధులు సాధిస్తానని చెప్పారు. తుంబూరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.



ప్రచారం నిర్వహిసున్న చిట్టీరావు

సత్తుపల్లి నియోజకవర్గంలో..

సర్పంచ్‌ల బరిలో 307 మంది



సత్తుపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి నియోజకవర్గంలో మూడో విడత జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు గ్రామాల్లో పూర్తి స్థాయిలో ప్రచారంలో నిమగ్నమయ్యారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగియటంతో అభ్యర్థులు పూర్తి స్థాయి ప్రచారంలోకి దిగారు.

నియోజకవర్గంలో మొత్తం 130 గ్రామ పంచాయతీలు ఉండగా వీటిలో పెనుబల్లి మండలంలో ఒక పంచాయతీ ఎన్నిక నిలిచి పోయింది. 129 గ్రామ పంచాయతీలకు గాను 13 గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవులకు ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. 116 పంచాయతీల సర్పంచ్ పదవులకు ఎన్నిక జరుగుతోంది. 116 పంచాయతీలలో సర్పంచ్ స్థానాలకు మొత్తం 307 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.

కల్లూరు మండలంలో 23 పంచాయతీల్లో రెండు ఏకగ్రీవం కాగా 21 పంచాయతీల్లో 62 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. పెనుబల్లి మండలంలో 32 పంచాయతీలకు గాను రెండు ఏకగ్రీవమయ్యాయి. 30 గ్రామ పంచాయతీ సర్పంచి పదవులకు 73మంది బరిలో ఉన్నారు. సత్తుపల్లి మండలంలో మూడు పంచాయతీ సర్పంచులు ఏకగ్రీవం కాగా మరో 18 గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవులకు పోటీ జరుగుతోంది. 52 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. తల్లాడ మండలంలో మొత్తం 27 గ్రామ పంచాయతీలకు గాను మూడు గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవులకు ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. 24 పంచాయతీ సర్పంచి పదవులకు 62 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. వేంసూరు మండలంలో 26 గ్రామ పంచాయతీలకు గాను మూడు పంచాయతీల్లో సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 23 గ్రామ పంచాయతీ సర్పంచుల పదవులకు 58 మంది బరిలో ఉన్నారు.

2339 మంది వార్డు అభ్యర్థులు

నియోజకవర్గంలో మొత్తం గ్రామ పంచాయతీల్లో 1208 వార్డులు ఉండగా వీటిలో 212 వార్డులకు ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. 994 వార్డులకు ఎన్నిక జరగనుంది. ఆయా వార్డుల్లో మొత్తం 2339 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. కల్లూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో 214 వార్డులుండగా వాటిలో 53వార్డుల్లో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. 160వార్డుల్లో ఎన్నిక జరగనుండగా 410 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పెనుబల్లి మండలంలో మొత్తం గ్రామ పంచాయతీల్లో 290వార్డులున్నాయి. వీటిలో 43వార్డులకు ఏకగ్రీవంగా వార్డు సభ్యులు ఎన్నికయ్యారు. 247 వార్డులకు ఎన్నిక అనివార్యమైంది. వీటిల్లో 574మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. సత్తుపల్లి మండలంలో మొత్తం 208 వార్డులకు గాను 40 వార్డులకు ఏకగ్రీవం సభ్యులు ఎన్నికయ్యారు. ఎన్నిక జరగనున్న 168వార్డుల్లో 402 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. తల్లాడ మండలంలో మొత్తం 252 వార్డులకు గాను 46వార్డులకు ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. 205వార్డుల్లో జరిగే ఎన్నికల్లో 487 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. వేంసూరు మండలంలో మొత్తం 244 వార్డులకు గాను 30వార్డుల్లో ఏకగ్రీవ ఎన్నిక జరగ్గా 214 వార్డులకు జరుగుతున్న ఎన్నికల్లో 466 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

తొలి పోరుకు వేళాయే!

(5వ పేజీ తరువాయి)

ఎర్రుపాలెం మండలాల్లో పోలింగ్ ప్రక్రియను నిర్వహించనున్నారు. వీటి పరిధిలో 20 పంచాయతీలు ఏకగ్రీవాలు అవగా.. మిగిలిన 172 గ్రామ పంచాయతీల్లో 488 మంది సర్పంచ్, 1,740 వార్డులకు గానూ 323 ఏకగ్రీవం కావటంతో 1417 వార్డులకు 3,424 మంది బరిలో ఉన్నారు. తొలి విడత ఎన్నికల్లో మొత్తం 2,41,137మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 1,16,384మంది పురుషులు, 1,24,743 మంది మహిళలు, ఇతరులు 10మంది ఓటర్లున్నారు. మొత్తం 1,582 పోలింగ్‌కేంద్రాల్లో పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ ఏర్పాట్లు సిద్ధం చేశారు. 1,899 మంది పోలింగ్ ఆఫీసర్లు, 2321 మంది పోలింగ్ సిబ్బందిని వినియోగిస్తున్నారు. 360 పోలింగ్‌కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నారు. 21 మంది మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియను పరిశీలించనున్నారు. తొలివిడతలో పోలింగ్ కోసం 2089 బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉంచారు. ఈ ఎన్నికల్లో 36 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించారు. 162 సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించారు. మండల కేంద్రాల్లో ఏర్పాట్లు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి ఎన్నికల అధికారులు, సిబ్బంది సామగ్రితో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.

కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

ముదిగొండ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని కోరారు. బుధవారం ముదిగొండ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు, పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న రాయల